నవతెలంగాణ 1
రంగారెడ్డి - వికారాబాద్
మంగళవారం 22 ఆగస్టు 2023

సిట్టింగ్‌లకే సీటు



- ఎన్నికల శంఖారావం పూరించిన గులాబీ బాస్
- ఉమ్మడి జిల్లాలో అన్ని సీట్లు సిట్టింగ్‌లకే..
- ఆశావహులకు బుజ్జగింపులు
- తాండూర్ టికెట్ పైలెట్ రోహిత్‌రెడ్డికే..
- పట్నం మహేందర్‌రెడ్డికి మంత్రి పదవి హామీ
- మహేశ్వరం, చేవెళ్ల, షాద్‌నగర్, పరిగి, ఇబ్రహీంపట్నంలో టికెట్ ఆశించి భంగపడ్డ ఆశావహులు
- ఇతర పదవుల్లో సర్దుబాటు చేస్తామని అధిష్టానం హామీ

సంచలనాలకు కేరాఫ్‌గా నిలిచే గులాబీ బాస్ మరోసారి తన మార్క్ చూపించారు. ఒకేసారి సుమారు 115 టికెట్లు ప్రకటించి రాజకీయ ప్రకంపనాలు సృష్టించారు. ఎవరు ఊహించని విధంగా టికెట్లు ప్రకటించారు. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలో సిట్టింగ్‌లకే మళ్లీ టికెట్ కేటాయించారు. వివాదం ఉన్నచోట్ల ఇతర నాయకులను బుజ్జగించడంలో గులాబీ బాస్ సఫలం అయ్యారు. ముఖ్యంగా తాండూర్, మహేశ్వరం, చేవెళ్ల, షాద్‌నగర్, పరిగి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లో మాజీ ఎమ్మెల్యేలు, ఇతర నేతలు టికెట్లు ఆశించినప్పటికీ కేసీఆర్ మాత్రం సిట్టింగ్ వైపే మొగ్గు చూపారు. టికెట్ రాని వారికి ఇతర పదవుల్లో సర్దుబాటు చేస్తామని హామీ ఇచ్చినట్టు సమాచారం.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం, షాద్‌నగర్, చేవెళ్ల, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, మహేశ్వరం, వికారాబాద్ జిల్లాలో వికారాబాద్, పరిగి, కొడంగల్, తాండూర్ నియోజకవర్గాలు ఉన్నాయి. ఆయా నియోజకవర్గాల్లో ప్రస్తుతం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే ఉన్నారు. వీరందరికీ వచ్చే ఎన్నికల్లో సైతం టికెట్లు దక్కాయి. అయితే ఇబ్రహీంపట్నంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి బదులు తన కుమారుడు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డికి టికెట్ ఇస్తారని అందరూ భావించారు. అలాగే ఇబ్రహీంపట్నం టికెట్ బీఆర్ఎస్ సీనియర్ నేత క్యామ మల్లేశ్ కూడా ఆశించారు. కానీ కేసీఆర్ మాత్రం మంచిరెడ్డి కిషన్‌రెడ్డికే కేటాయించారు. మహేశ్వరంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నారు. అయితే ఇక్కడ మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేశారు. ఒక దశలో టికెట్ రాకుంటే పార్టీని వీడుతారని కూడా సమాచారం జరిగింది. కానీ అధిష్టానం తీగల కృష్ణారెడ్డిని బుజ్జగించింది. తనకే ఇతర పదవి ఇస్తామని హామీ ఇచ్చి మహేశ్వరం టికెట్ సబితాఇంద్రారెడ్డికి కేటాయిచింది. షాద్‌నగర్‌లో ప్రస్తుతం అంజయ్యయాదవ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. అయితే మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి బీఆర్ఎస్ టికెట్ ఆశించారు. కానీ అధిష్టానం మాత్రం అంజయ్యయాదవ్ వైపే మొగ్గు చూపింది. రాజేంద్రనగర్‌లో ప్రస్తుతం ప్రకాశ్‌గౌడ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. అయితే ఇక్కడి నుంచి మంత్రి సబితాఇంద్రారెడ్డి కుమారుడు కార్తీక్‌రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి సైతం టికెట్ ఆశిస్తున్నట్టు ప్రచారం జోరుగా జరిగింది. కానీ చివరికి ప్రకాశ్‌గౌడ్‌కే రాజేంద్రనగర్ టికెట్ దక్కింది. శేరిలింగంపల్లి విషయానికి వస్తే ప్రస్తుతం అరికపూడి గాంధీ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఇక్కడి నుంచి బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ టికెట్ ఆశించారు. కానీ అధిష్టానం మాత్రం అరికపూడి గాంధీకే టికెట్ కేటాయించింది. చేవెళ్లలో ప్రస్తుతం కాలే యాదయ్య ఎమ్మెల్యేగా ఉన్నారు. ఇక్కడ మాజీ ఎమ్మెల్యే రత్నం టికెట్ ఆశించారు. తనకే టికెట్ వస్తుందని పలుమార్లు ప్రెస్‌మీట్లు పెట్టి మరీ చెప్పారు. కానీ కేసీఆర్ మాత్రం సిట్టింగ్ ఎమ్మెల్యే కాలే యాదయ్యకే టికెట్ కేటాయించారు.

నియోజకవర్గం	పేరు
మహేశ్వరం	పి.సబితాఇంద్రారెడ్డి(సిట్టింగ్)
షాద్‌నగర్	అంజయ్యయాదవ్(సిట్టింగ్)
ఇబ్రహీంపట్నం	ఎం.కిషన్‌రెడ్డి(సిట్టింగ్)
రాజేంద్రనగర్	టి.ప్రకాశ్‌గౌడ్(సిట్టింగ్)
చేవెళ్ల	కాలే యాదయ్య(సిట్టింగ్)
శేరిలింగంపల్లి	అరికపూడి గాంధీ(సిట్టింగ్)
వికారాబాద్	మెతుకు ఆనంద్(సిట్టింగ్)
పరిగి	కొప్పుల మహేశ్‌రెడ్డి(సిట్టింగ్)
తాండూర్	పైలెట్ రోహిత్‌రెడ్డి (సిట్టింగ్)
కొడంగల్	పట్నం నరేందర్‌రెడ్డి(సిట్టింగ్)

వికారాబాద్ జిల్లాలో..

వికారాబాద్ జిల్లాలో వికారాబాద్, పరిగి, కొడంగల్, తాండూర్ నియోజకవర్గాలు ఉన్నాయి. వికారాబాద్, కొండగల్‌లో అందరూ ఊహించినట్టు గానే వికారాబాద్ టికెట్ మెతకు ఆనంద్, కొడంగల్ టికెట్ పట్నం నరేందర్‌రెడ్డిలు సిట్టింగ్‌లకే టికెట్ దక్కింది. ఇక పరిగి, తాండూర్ విషయానికి వస్తే.. ఈ నియోజకవర్గాల్లో ఆశావహులు టికెట్ ఆశించారు. పరిగిలో డీసీసీబీ చైర్మెన్ మనోహర్‌రెడ్డి టికెట్ ఆశించినప్పటికీ కేసీఆర్ మాత్రం సిట్టింగ్ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డికే టికెట్ కేటాయించారు. ఇక ఎప్పటి నుంచో వివాదస్పదంగా ఉన్న నియోజకవర్గం తాండూర్. ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేంతా విభేదాలు ఉన్నాయి. ఇరువురు నేతలు పోటాపోటీగా టికెట్ తమదే అంటే తమదే అని బహిరంగంగానే ప్రకటించారు. అయితే గులాబీ బాస్ మాత్రం రోహిత్‌రెడ్డికే టికెట్ కేటాయించారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డిని బుజ్జగించడంలో గులాబీ పార్టీ పెద్దలు ఇక్కడ సఫలం అయ్యాయి. మాజీ మంత్రికి మళ్లీ మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చినట్టు సమాచారం. పైలెట్ రోహిత్‌రెడ్డి, పట్నం మహేందర్‌రెడ్డిల మధ్య ఎంపీ రంజిత్‌రెడ్డి సయోధ్య కుదిర్చారు. ఇరువురు నేతలను అధిష్టానం పెద్దలతో కలిపించి సమస్యకు పరిష్కారం చూపించారు. దీంతో తాండూర్ టికెట్ వ్యవహారం కొలిక్కి వచ్చింది. ఏది ఏమైనా జిల్లాలో మొత్తం సిట్టింగ్‌లకే టికెట్లు కేటాయించడంతో ఎమ్మెల్యేల్లో జోష్ వచ్చింది. ఇక ఎన్నికల సమరానికి సిద్ధం అవుతున్నారు.

ఎయిర్‌పోర్ట్‌లో 397 గ్రాముల బంగారం పట్టివేత



నవతెలంగాణ-శంషాబాద్

విదేశాల నుంచి అక్రమంగా శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి బంగారాన్ని తీసుకువచ్చిన ప్రయాణికుడిని హైదరాబాద్ కస్టమ్స్ అధికారులు తనిఖీలు చేసి పట్టుకున్నారు. ఈ సంఘటన ఎయిర్‌పోర్టులో సోమవారం తెల్లవారుజామున జరిగింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం షార్జా నుంచి ఒక ప్రయాణికుడు ఇండిగో 6ఇ 1422 విమానంలో తెల్లవారుజామున హైదరాబాద్ ఎయిర్ పోర్ట్‌కు చేరుకున్నాడు. అనుమానంతో అధికారులు అతని లగేజ్‌ని తనిఖీ చేశారు. ఎలాంటి ఆధారాలు లేని 397 గ్రాముల బంగారాన్ని గుర్తించారు. వెంటనే బంగారం స్వాధీనం చేసుకున్న అధికారులు నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. బంగారం విలువ రూ.20.59 లక్షలు ఉంటుందని అంచనా వేశారు.

ఉత్కంఠ వాతావరణంలో మద్యం షాపుల వేలం పాట

- వేలంపాటలో పాల్గొన్న వేలాదిమంది
- లాటరీ పద్ధతిలో మద్యం షాపుల ఎంపిక
- కలెక్టర్ల ఆధ్వర్యంలో సాగిన వేలంపాట
- శంషాబాద్ ఆరులు తీరిన వాహనాలు



నవతెలంగాణ-శంషాబాద్

తెలంగాణ ప్రభుత్వ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 2023-25 మద్యం పాలసీలో భాగంగా స్వీకరించిన మద్యం షాపుల దరఖాస్తుల వేలంపాట (లాటరీ పద్ధతి) శంషాబాద్‌లోని మల్లికా కన్వెన్షన్‌లో సోమవారం అధికారులు నిర్వహించారు. ఈ వేలం పాట కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్ పాల్గొన్నారు. శంషాబాద్ జోన్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పరిధిలో 100 వైన్ షాపులకు, సరూర్‌నగర్ పరిధిలో 134 వైన్ షాపులకు వేలంపాట నిర్వహించారు. మల్లికా కన్వెన్షన్‌లో రెండు విభాగాలుగా శంషాబాద్ జోన్, సరూర్ నగర్ జోర్లను వేరు వేరుగా వేలంపాట నిర్వహించారు. కలెక్టర్ల సమక్షంలో లాటరీ పద్ధతిని అనుసరించి కేటాయించారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన వేలంపాట కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. 50 నుంచి 170 వరకు ఒక్కో వైన్ షాప్‌కు వేలంపాటలో పోటీదారులు పాల్గొన్నారు. వేలాదిమంది వేలంపాటలో పాల్గొనడానికి రావడంతోటి నేషనల్ హైవే ప్రధాన రహదారితో పాటు మల్లికా కన్వెన్షన్ సింప్లెక్స్ ఏరియా కార్లతో నిండిపోయింది.



పేద ప్రజలకు సేవ చేయడానికి యూనివర్సల్ హెల్త్ కేర్

- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

నవతెలంగాణ-రాజేంద్రనగర్

పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి కేవలం ఒక రూపాయి మాత్రమే ఫీజుగా తీసుకొని వైద్యం చేయడానికి యూనివర్సల్ హెల్త్ కేర్ శ్రీ శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించినట్టు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ తెలిపారు. సోమవారం దుర్గానగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన యూనివర్సల్ హెల్త్ కేర్ హాస్పిటల్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయడానికి కేవలం ఒక రూపాయి తీసుకొని వైద్యం చేస్తున్న యూనివర్సల్ హెల్త్ కేర్ హాస్పిటల్స్ సిబ్బందికి ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. కాటేదాన్ ప్రాంతంలో ఎక్కువగా కార్మికులు నివసిస్తున్నారని, అలాంటి ఈ ప్రాంతంలో ఈ హాస్పిటల్ ఏర్పాటు చేయడం కార్మికులు అదృష్టంగా భావిస్తున్నారని తెలిపారు. పేద ప్రజలందరూ ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ హాస్పిటల్‌లో 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వచ్చిన యువ డాక్టర్లకు ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఒక్క రూపాయికే వైద్యంతో పాటు వివిధ రకాల పరీక్షలు, మందులను కూడా అతి తక్కువ రేటుకు ఇవ్వడం గొప్ప విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాకేష్‌రెడ్డి, సుచరిత రెడ్డి, మాజీ కార్పొరేటర్ ప్రేమ్‌దాస్‌గౌడ్, గంగాధర్ గుప్తా, హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్లు డాక్టర్ సునీల్ ,డాక్టర్ వికాస్ రెడ్డి, డాక్టర్ తేజ సాయి పాల్గొన్నారు.



విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి



- ఉపాధ్యాయ, లెక్చరర్ల ఖాళీలు భర్తీ చేయాలి
- విజ్ఞాన తెలంగాణతోనే బంగారు తెలంగాణ సాధ్యం
- పెండింగ్‌లో స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు
- ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన
- కలెక్టరేట్‌లోకి వెళ్లేందుకు యత్నం
- అడ్డుకున్న పోలీసులు, ఇరువురి మధ్య తోపులాట
- అనంతరం అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

విద్యారంగంలో నెలకొన్న ప్రధాన సమస్యలైన ఉపాధ్యాయ, అధ్యాకుల ఖాళీలను భర్తీ చేసి, విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బంగారు తెలంగాణ కావాలంటే.. ముందు విజ్ఞాన తెలంగాణ కావాలని.. విజ్ఞాన తెలంగాణతోనే బంగారు తెలంగాణ సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట విద్యార్థులు పెద్ద ఎత్తున్న ధర్నా చేపట్టారు. ప్లకార్డులు ప్రదర్శించి తమ నిరసన తెలిపారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. అధికారులు బయటకు రావాలని డిమాండ్ చేశారు. అధికారులు బయటికి వచ్చే పరిస్థితి లేకపోవడంతో చేసేదేమీ లేక విద్యార్థులు కలెక్టర్ కార్యాలయంలోకి చొచ్చుకుపోయేందుకు ప్రయత్నం చేశారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు విద్యార్థులను అడ్డుకున్నారు. ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులకు సర్దిచెప్పే ప్రయత్నం చేయడంతో విద్యార్థులు వెనక్కి తగ్గారు. పోలీసుల సమక్షంలో అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో పేద విద్యార్థులకు మెరుగైన విద్యబోధన అందడం లేదన్నారు. చదువు చెప్పే సార్లు లేకపోతే విద్యార్థులకు చదువేట్ల వస్తాదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విద్యాశాఖకు ప్రాతినిధ్యం వహిస్తూ విద్యాశాఖ మంత్రి ఇలాఖాలో 15 ఏండ్ల కింద మంజూరైన కాలేజీలు నేటికీ అద్దె భవనాల్లో కొనసాగడం సిగ్గుచేటన్నారు. విద్యాశాఖ మంత్రి ప్రాంతంలో సమస్యలు ఇలా ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న సమస్యల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు రూ. ఐదు వేల కోట్ల స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సీఎం కేసీఆర్ విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో పెడుతూ తమ సీటు కాపాడుకోవడానికి తమ ఎమ్మెల్యేలకు మాత్రం క్రమం తప్పకుండా గౌరవ వేతనాలు చెల్లిస్తున్నారని మండిపడ్డారు. ఒక పూట కూడా ఆలస్యం కాకుండా చూసుకుంటున్నాడని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం తక్షణమే విద్యార్థుల సమస్యలకు పరిష్కారం చూపకపోతే 'చలో హైదరాబాద్' కార్యక్రమం పెద్దఎత్తున్న ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు.

రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి.శంకర్ మాట్లాడుతూ జిల్లాలో విద్యారంగం నిర్వీర్యం అయిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ఎక్కడ చూసినా శిథిలావస్థలో ఉన్నాయన్నారు. 'మన ఊరు- మన బడి' కార్యక్రమంతో కొన్ని పాఠశాలలు మాత్రమే మెరుగుపర్చరన్నారు. మిగతా పాఠశాలల పరిస్థితి ఏంటనీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జిల్లాలో సంక్షేమ వసతి గృహాల నుంచి మొదలుకుంటే తరగతి గదుల వరకు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ప్రాంతానికి మంజూరైన కాలేజీలను, మరొక ప్రాంతంలో నడుపుతూ విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. జిల్లాలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న కాలేజీలకు పక్క భవనాలు నిర్మించాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజురియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిఫ్‌లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మస్కు శివ, సహాయ కార్యదర్శులు గుండె శివ, లిఖిత్‌కుమార్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీకాంత్, విప్లవ్‌కుమార్, మద్దెల శ్రీకాంత్, తరంగ్, అరుణ్‌కుమార్, కుర్మిద్ద శివ, మీసాల స్టాలిన్, తదితరులు పాల్గొన్నారు.





ఇప్పించిన అప్పు తీర్చకుండా..

డబ్బుల కోసం బాలుడి కిడ్నాప్

- నలుగురు నిందితుల అరెస్టు, రిమాండ్
- రూ.2 కోట్లు ఇవ్వాలని లేకుంటే చంపేస్తామని బెదిరింపు
- కేసు ఛేదించిన కడ్తాల్ పోలీసులకు రివార్డు
- ఎర్టీగా వాహనం, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం



నవతెలంగాణ-శంషాబాద్

తీసుకున్న డబ్బులు తిరిగి చెల్లించాలని ఒత్తిడి చేస్తే డబ్బులు చెల్లించకపోగా మధ్యవర్తిగా ఉండి ఇప్పించిన వ్యక్తి కొడుకుని డబ్బుల కోసం బాలుడిని కిడ్నాప్ చేసిన వ్యక్తులను కేవలం 7 గంటల స్వల్ప వ్యవధిలో పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటన కడ్తాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 20వ తేదీన జరిగింది. ఘటనకు సంబంధించిన వివరాలను శంషాబాద్ జోన్ డీసీపీ కె.నారాయణరెడ్డి సోమవారం డీసీపీ జోన్ కార్యాలయంలో మీడియాకు వెల్లడించారు. అనంతపురం జిల్లా కనికల్ మండలం ఎల్‌బి నగర్ గ్రామానికి చెందిన కొప్పోల్ లక్ష్మి రంగారెడ్డి జిల్లా కడ్తాల్ గ్రామంలో నివాసం ఉంటోంది. ఆమె కూరగాయల నర్సరీ నిర్వహిస్తున్నది. ఈమెకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న 16 ఏండ్ల కొడుకు ఉన్నాడు. ఇతను నర్సరీలో పని చేస్తూ ఆమెకు చేదోడువాదోడుగా ఉంటున్నాడు. అనంతపురం జిల్లా కనికల్ తాలూకా అంబాపురం గ్రామానికి చెందిన గౌని బసవరాజు వీరికి డ్రైవర్‌గా ఉంటూ కుటుంబ సభ్యులతో సన్నిహితంగా మెలిగేవాడు. వారికి ఉన్న పరిచయం కారణంగా నిందితుడు బసవరాజు వికారాబాద్‌లో నర్సరీ నిర్వహించుకోవడానికి ఆమె ఇతరుల వద్ద అతనికి రూ.11 లక్షలు, మరోసారి 15 లక్షలు ఆమె జమానాత్ గా ఉండి వేరే వారి వద్ద డబ్బులు ఇప్పించింది. అయితే ఆ డబ్బులు తిరిగి కట్టాలని ఆమె చాలాసార్లు అతన్ని అడిగింది. కానీ నిందితుడు ఆ డబ్బులు ఎగొట్టాలన్న దురుద్దేశంతో ఉన్నాడు. మరి కొన్ని డబ్బులు అక్రమంగా ఆమె వద్ద నుంచి తీసుకోవాలని ఆలోచన చేశాడు. తన వద్ద పనిచేసే వికారాబాద్ జిల్లా కొత్తగడి గ్రామానికి చెందిన చిన్నారెడ్డిగూడెం సాయికుమార్, ముత్రగళ్ల భుజంగం, చిలుకూరు కుమార్ సహాయంతో ఆమె కొడుకును అపహరించాలని భావించాడు. రెండు కోట్ల రూపాయలు వసూలు చేయాలని నిర్ణయించుకున్నాడు. ఇందులో భాగంగానే ఈ నెల 19వ తేదీన నిందితుడు బసవరాజు రాత్రి 8 గంటలకు బాలునికి ఫోన్ చేసి ఉదయం 6 గంటలకు నారు కావాలని చెప్పాడు. దీంతో 20వ తేదీన తెల్లవారుజామున 4 గంటలకు తను తనతో పాటు మరో ముగ్గురుతో కలిసి నర్సరీ దగ్గరకు వచ్చాడు. ఐదున్నర గంటల సమయంలో బాలుడు నర్సరీ వద్దకు రాగానే నలుగురు వ్యక్తులు కలిసి ఆ బాలుడిని ఎర్టిగా కారులో కిడ్నాప్ చేశారు. బాలుడి తల్లి లక్ష్మి ఉదయం 6 గంటలకు లేచి రూమ్‌లో చూస్తే బాలుడు కనిపించలేదు. ఉదయం 8 గంటలకు తన తమ్ముడు ప్రసాద్ ఫోన్ చేసి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేశామని, బాలుడు క్షేమంగా ఇంటికి రావాలంటే రెండు కోట్ల రూపాయలు ఇవ్వాలని లేకపోతే చంపేస్తామని చెప్పి ఫోన్ స్విచాఫ్ చేసినట్టు చెప్పాడు. దీంతో ఆమె మధ్యాహ్నం 12:30 గంటలకు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు స్వీకరించిన కడ్తాల్ పోలీసులు అప్రమత్తమై సాంకేతిక ఆధారాలతో కారును వెతికే పనిలో పడ్డారు. కర్నూలు జిల్లా ఆలూరు పోలీసుల సహాయంతో ఆలూరు గ్రామంలో కిడ్నాప్ చేసిన కారును గుర్తించారు. నలుగురు కిడ్నాపర్లను పట్టుకున్నారు. వారి ఆధీనంలో ఉన్న బాలుడిని రక్షించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. నిందితులు బాలుడిని కడ్తాల్ నుంచి షాద్‌నగర్, పరిగి, వికారాబాద్ అటు నుంచి జిల్లా కర్నూలు జిల్లాలోని ఆలూరుకు కారులో తిప్పారు. అతి తక్కువ సమయంలో పోలీసులు చాకచక్యంగా నిందితులను పట్టుకోవడంతో పాటు బాలుడిని కిడ్నాపర్ల చెర నుంచి విడిపించారు. ఈ కేసులో కీలక పాత్ర పోషించిన పోలీసులను ఉన్నతాధికారులు అభినందించారు. కేసును త్వరగా ఛేధించిన వారికి రివార్డు అందజేస్తామని తెలిపారు. నిందితులపై యు/ఎ364 ఏ ఐపిసి సెక్షన్ 84 జేజే ఆక్ట్ ప్రకారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సమావేశంలో శంషాబాద్ జోన్ అడిషనల్ డీసీపీ రాంకుమార్, షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామి స్వీయ పర్యవేక్షణలో సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హరిశంకర్‌గౌడ్, కడ్తాల్ ఎస్సై బలరాం, ఆమనగల్ ఎస్సై వెంకటేష్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మంత్రి కావడం ఖాయం

- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నీరటి రాజుముదిరాజ్



నవతెలంగాణ-శంషాబాద్

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ ముచ్చటగా నాలుగోసారి అత్యంత భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచి, మంత్రి కావడం ఖాయమని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నీరటి రాజు ముదిరాజ్ అన్నారు. ఎమ్మెల్యే టి ప్రకాష్‌గౌడ్‌కు మరోసారి సీఎం కేసీఆర్ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ కేటాయించడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన శంషాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన శంషాబాద్ మండలంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టారని అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామాలు, పట్టణాల్లోని తేడా లేకుండా అభి వృద్ధి చెందుతున్నాయని తెలిపారు. కార్యకర్తలకు ఏ చిన్న ఆపద వచ్చినా నేనున్నానంటూ భరోసా ఇచ్చే నా యకుడు ప్రకాష్‌గౌడ్ అని అన్నా రు. ఆయన చేసిన సేవలు రికార్డు చూసిన ముఖ్యమంత్రి మరోసారి అవకాశం కల్పించడం పట్ల ధన్యవా దాలు తెలిపారు. ఈసారి భారీ మెజార్టీతో గెలవడంతో మంత్రి కావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కేచంద్రారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు టికెట్ కేటాయించడంతో బీఆర్ఎస్ సంబురాలు





నవతెలంగాణ-శంషాబాద్

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్‌కు మరోసారి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు సీఎం కేసీఆర్ టికెట్ కేటాయించడంతో సోమవారం శంషాబాద్‌లో బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు. మండల పరిధిలోని పాలమాకులలో పార్టీ మండల అధ్యక్షులు కే.చంద్రారెడ్డి ఆధ్వర్యంలో సంబురాలు జరిగాయి. ఎమ్మెల్యే జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఎమ్మెల్యే మంత్రి కావడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్, జడ్పీటీసీ నీరటి తన్వీరాజుముదిరాజ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దండు ఇస్తారి, ఎంపీటీసీ గుడాల ఇంద్రాకృష్ణ, సరిత రవీందర్, ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ శ్రవణ్‌కుమార్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ బొమ్మ దవణాకర్‌గౌడ్, జి.మల్లికార్జున, ఏ.ప్రభాకర్‌గౌడ్, మైలారం భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.



జై ఆనంద్ అన్న..

వికారాబాద్ ఎమ్మెల్యేగా ఎమ్మెల్యే ఆనంద్‌కు రెండోసారి ఎమ్మెల్యే టికెట్ రావడంతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలు సంబురాలు జరుపుకున్నారు.

నవతెలంగాణ-మర్పల్లి

ఎమ్మెల్యేకు టికెట్ ఖాయంతో సంబురాలు

నవతెలంగాణ-కోట్‌పల్లి

వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనందుకు ఎమ్మెల్యే టికెట్ ఖరారు చేయడంతో కోట్‌పల్లి మండల నాయకులు ఆయనకు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



పరిగి బీఆర్ఎస్ అభ్యర్థిగా కొప్పుల మహేష్ రెడ్డి



నవతెలంగాణ-పరిగి

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పరిగి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డిని సీఎం కేసీఆర్ మొదటి లిస్టులో ప్రకటించారు. దీనితో పరిగిలోని బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు. 2018 ముందు రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడిగా తనకంటూ ఓ ప్రత్యేకతను చాటుకున్నాడు. 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందాడు. ఇప్పుడు మరోసారి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డిని సీఎం కేసీఆర్ ప్రకటించారు.

తప్పనిసరిగా పంట సాగు వివరాలు నమోదు చేసుకోవాలి

- ఏఈఓ మహేష్ యాదవ్

నవతెలంగాణ-మర్పల్లి

మండలంలోని సిరిపురం క్లస్టర్‌లోని వీర్లపల్లి, పంచలింగాల, కొత్లాపూర్, అల్లాపూర్, గ్రామాల్లో రైతులు 60 శాతమే ఆన్‌లైన్‌లో పంట వివరాలు నమోదు చేసుకున్నారని ఇంకా 40 శాతం రైతులు నమోదు చేసుకోవాలని పంట వివరాలు నమోదు చేసుకోకపోతే పత్తి, కంది, మొక్కజొన్న, జొన్న, మినుములు, పెసర, పంటలు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవడానికి అవకాశాలు కోల్పోతారని అన్నారు. గత సంవత్సరం పంట వివరాలు నమోదు చేసుకోకపోవడంతో రైతులు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అందుకే రైతులందరూ వారి పంటలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

కుల్కచర్లలో నకిలీ అల్లం, వెల్లుల్లి పేస్టు పట్టివేత





నవతెలంగాణ-కుల్కచర్ల

ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే నకిలీ సరుకులు అమ్మితే కఠిన చర్యలు తప్పవని పరిగి డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి అన్నారు. డీఎస్పీ విలేకరుల సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం..మండల కేంద్రంలో పూసల రాము అనే వ్యక్తి నకిలీ అల్లం పేస్ట్ అమ్ము తున్నాడని, సమాచారం రావడంతో ఎస్సై శ్రీశైలం తన సిబ్బందితో కలిసి అతనిని అదుపులోకి తీసుకొని విచారించారు. హైదరాబాద్‌లోని కుషాయిగూడకు చెందిన భాను ప్రసాద్ నాగారం కాలనీలో తన గోదాంలో నకిలీ అల్లం పేస్టును తయారుచేసి తక్కువ ధరకు అమ్మే మవాడు.భాను ప్రసాద్ నుంచి పూసల రాము అనే వ్యక్తి నకిలీ అల్లం పేస్టును కొని పలు మార్కెట్లలో అమాయక ప్రజలకు అమ్మేవాడు. కుల్కచర్లలో పూసల రాము అనే వ్యక్తి దగ్గర 200 కిలోల నకిలీ అల్లం పేస్టును, హైదరాబాదులో భాను ప్రసాద్ గోదాంలో 240 కిలోల అల్లం పేస్ట్, 40 కిలోల వెల్లుల్లి, 11/2 కేజీల సెట్రిక్ యాసిడ్, 2 కేజీల నిమ్మ ఉప్పు, 100 ఎంఎల్ ఎసిటిక్ యాసిడ్ కెమికల్‌ను స్వాధీనం చేసుకుని, ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు. కుల్కచర్ల శ్రీశైలం, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి పార్టీ టికెట్ కేటాయింపు హర్షణీయం

- తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్ నాయక్



నవతెలంగాణ-తాండూరు

తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి పార్టీ టికెట్ కేటాయించడం హర్షనీయమని తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్ నాయక్ అన్నారు. సోమవారం బీఆర్ఎస్ ప్రకటించిన జాబితాలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి పార్టీ టికెట్ కేటాయించడం పట్ల ఆయన సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్‌కు ఒక ప్రకటనలో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ.. 40 ఏండ్లుగా చేయలేని అభివృద్ధిని యువనాయ కుడిగా ఎమ్మెల్యే 4 ఏండ్లలో చేసి చూపించారన్నారు. తాండూర్ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తూ గతంలో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధికి కృషి చేస్తున్న రోహిత్ రెడ్డికి బీఆర్ఎస్ టికెట్ కేటాయించడం సంతోషకరమన్నారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యేను తాండూరు ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. వచ్చే ప్రభుత్వంలో రోహిత్‌రెడ్డి మంత్రిగా అవ్వడం ఖాయమన్నారు.

లద్దాక్‌లో భారత సైనికుల మృతి తీరని లోటు

- బొంపల్లి గ్రామ యువకుల సంతాపం

నవతెలంగాణ-దోమ

జమ్మూ కాశ్మీర్లో లద్దాక్ పరిసర ప్రాంతాల్లో ఉన్న ఓ లోయలో భారత సైనికులు మృతి చెందడం తీరనిలోటని బొంపల్లి గ్రామయువకులు అన్నారు. సోమవారం మండల పరిధిలోని బొంపల్లిలో గ్రామ యువకులందరూ మృతి చెందిన వీర జవాన్లకు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలంలోని తంగళ్ళపల్లి గ్రామ పంచాయతీలోని తిరుమల దేవుని పల్లికి చెందిన నేరటి చంద్రశేఖర్ ముదిరాజ్‌తో పాటు మరో 8 మంది జవాన్లు లాద్దాక్‌లోని ఓ ప్రాంతంలో లోయలో పడి మృతి చెందారు. వారికి సంతాపంగా సోమవారం బొంపల్లిలో శివాజీ చౌక్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి మృతి చెందిన వీర జవాన్లకు నివాళులర్పించారు. కార్యక్రమంలో గుడిసె రాములు,దోరవోని ప్రవీణ్ యాదవ్, రాజేష్ యాదవ్, చాకలి భాస్కర్, బంటు నర్సింలు, లోకేష్ యాదవ్, అప్పగాల్ల మహేష్, ఉప్పగుంట యాదయ్య, ముద్దం ఆంజనేయులు, కుర్వ శ్రీనివాస్, ఉదన్‌రావుపల్లి శ్రీనివాస్, ఉదానావుపల్లి యాదయ్య, సంద సురేష్ పాల్గొన్నారు.



ఏకతాటిపైకి గులాబీ నేతలు

- రాజీ కుదిర్చిన ఎంపీ రంజిత్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో వలసలకు చెక్
- పట్నంకు మంత్రి.. మనోహర్‌కు త్వరలో కీలక పదవి
- గ్రౌండ్ వర్క్‌లో కీ రోల్ వ్యవహరించిన ఎంపీ రంజిత్‌రెడ్డి
- సీఎం కేసీఆర్, కేటీఆర్‌తో కీలక చర్చలు





నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో బీఆర్ఎస్ వర్గ పోరుకు చెక్ పెట్టేందుకు బీఆర్ఎస్ అధిష్టానం చేసిన కృషి ఫలించింది. బీఆర్ఎస్ నేతలను ఏకతాటికి తీసుకురావడంలో విజయం సాధించింది. ఇందులో ఎంపీ రంజిత్‌రెడ్డి కీలక పాత్ర పోషించారు. క్షేత్రస్థాయిలో నెలకొన్న వర్గ విబేధాలకు చెక్ పెట్టేందుకు వారం రోజులుగా తీవ్ర కృషి చేశారు. కొంత కాలంగా తాండూర్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డిల మధ్య పచ్చిగడ్డి వేస్తే భగ్గుమంటున్న పరిస్థితి ఉన్న విషయం విధితమే. కొన్ని సందర్భాలలో ఇరువర్గాలు బహిరంగంగానే విమర్శలు చేసుకున్న పరిస్థితి. ఇలాంటి సమయంలో ఇద్దరి లీడర్ల మధ్య రాజీ కుదర్చడంలో ఎంపీ రంజిత్‌రెడ్డి కృషి ఎనలేనిదని బీఆర్ఎస్ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి మధ్య రాజీ కుదర్చడమే కాకుండా.. ఇద్దరి లీడర్లను స్వయంగా సీఎం కేసీఆర్ వద్దకు తీసుకెళ్లారు. మహేందర్‌రెడ్డికి మంత్రి పదవి కోసం కృషి చేశారు. పరిగి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ మనోహర్‌రెడ్డిల మధ్య కొనసాగుతున్న పోరుకు చెక్‌పెట్టారు. మనోహర్ విషయంలో స్వయంగా మంత్రి కేటీఆర్‌తో మాట్లాడారు.. మనోహర్‌రెడ్డి ఎమ్మెల్యే టికెట్ విషయంలో వెనక్కి తగ్గేలా ప్రయత్నం చేశారు. పట్నంకు మంత్రి వరించింది.. కానీ మనోహర్‌రెడ్డి పరిస్థితి ఏంటీ అనేది ప్రశ్నార్థకంగా మిగిలింది. ఆయనకు భవిష్యత్‌లో కీలక పదవి ఇవ్వబోతున్నట్టు అధిష్టానం మాట ఇచ్చిందని పార్టీ శ్రేణులు చెబుతున్నారు. మొత్తానికి రంగారెడ్డి జిల్లాలో బీఆర్ఎస్ బీటలు బారకుండా తన రాజకీయ చతురతతో బీఆర్ఎస్ నాయకులను ఏకతాటి మీదికి తీసుకురావడంలో చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి చేసిన కృషి ఫలించింది. ఎంపీ కృషి పట్ల బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నేడు నర్కూడకు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ రాక

- విజయవంతం చేయాలి
- జడ్పీటీసీ నీరటి తన్విరాజ్



నవతెలంగాణ-శంషాబాద్

మండల పరిధిలోని నర్కూడ గ్రామానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్‌గౌడ్ వివిధ అభివృద్ధి పనులలో భాగంగా విచ్చేస్తున్నారని శంషాబాద్ జడ్పీటీసీ నీరటి తన్విరాజు ముదిరాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నర్కూడ గ్రామం తో పాటు చౌదర్‌గూడ గ్రామంలో కూడా వివిధ అభివృద్ధి పనుల్లో పాల్గొంటారని తెలిపారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో శంషాబాద్ మండలంలో శరవేగంగా వందల కోట్ల రూపాయలతో పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఆయన పనితనాన్ని చూసి సీఎం కేసీఆర్ మళ్ళీ ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజల శ్రేయస్సు కోరే ఎమ్మెల్యే ప్రకా ష్‌గౌడ్‌ను రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు మరోసారి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించినందుకు సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్య కర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సతీష్
- వికారాబాద్ కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సతీష్ డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. విద్యారంగంలో ఖాళీలను భర్తీ చేయాలన్నారు. హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాల న్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాజశేఖర్, అనిల్, సురేష్, మహమూద్, నవీన్, కళ్యాణ్, శ్రీకాంత్, సిరియల్ రాకేష్, అభిషేక్, కార్తీక్, సిరియాల్ సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలు తమ ఆరోగ్యం పట్ల అవగాహనతో ఉండాలి

- ప్రొఫెసర్ డా.రాంచందర్ మెడికల్ కాలేజ్ వికారాబాద్



నవతెలంగాణ-కోట్‌పల్లి

ప్రజలు తమకు వచ్చే రోగాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రోగాలు వచ్చినప్పుడు వైద్యులను సంప్రదించి తగిన సలహాలు సూచనలు తీసుకొని ప్రాణాలు కాపాడుకోవాలని వికారాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్ రాంచందర్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని బార్వాద్ గ్రామంలో హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వికారాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా క్యాంపును ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు నిరంతరం ఆరోగ్యం పట్ల అవగాహనతో ఉండాలని చిన్న చిన్న రోగాలే కద అని అజాగ్రత్తతో ఉండకుండా అందుబాటులో ఉన్న వైద్యులను సంప్రదించాలని వైద్యులు సూచించిన మందులను వాడాలన్నారు. గ్రామీణ ప్రాంతాలు నిర్వహించే ఇలాంటి క్యాంపులను సద్వినియోగ పరచుకోవాలన్నారు. క్యాంపును ప్రారంభిస్తూ సర్పంచ్ వెంకటేశ్ యాదవ్, పిఎ సిఎస్ చైర్మన్ రాంచంద్ర రెడ్డి, మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఆరోగ్యం వైద్యం పట్ల అవగాహన కల్పించడం గొప్ప విషయమని ఇలాంటి కార్యక్రమాలు బార్వాద్ గ్రామంలో నిర్వహించడం హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్, డాక్టర్ అనంతరెడ్డి హాస్పిటల్ స్వచ్ఛంద సంస్థలకులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలోని నిరుపేద ప్రజలకు ఆరోగ్యం, విద్య పట్ల, అవగాహన కల్పిస్తూ వారిన కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే తమ సంస్థ లక్ష్యమని లక్ష్యం అనిహెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వారన్నారు. కార్యక్రమంలో డా.వినోద్ కుమార్, డాక్టర్ పావని, గైనకాలజిస్ట్, డాక్టర్ రాఘవేందర్, జనరల్ ఫిజీషియన్, డాక్టర్ గిరీష, ఓరల్ మెడిసిన్, డాక్టర్ స్రవంతి ఎండి, డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ వాసంతి, డాక్టర్ కవిత, ఫిజియోథెరపీ, డా గంగరాజు, హెల్పింగ్ అండ్ హాండ్స్ ఆర్గనైజేషన్ మెంబర్స్ యం. రమేష్, జెడ్.పి.హెచ్.ఎస్. ఉన్నత పాఠశాల బార్వాద్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వెంకటరత్నం, వేణు, రామచందర్, రాజశేఖర్, పారుక్, ఎస్వీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైష్ణవి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

కాటేదాన్ అమ్మ గార్డెన్‌లో బీసీబంధు చెక్కుల పంపిణీ

- శంషాబాద్ ఎంపీడీవో వసంతలక్ష్మి



నవతెలంగాణ-శంషాబాద్

తెలంగాణ ప్రభుత్వం బీసీల కోసం ప్రవేశపెట్టిన బీసీ బందు చెక్కుల పంపిణీ కార్యక్రమం రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని కాటేదాన్ అమ్మ గార్డెన్‌లో మధ్యాహ్నం 3 గంటలకు ఉంటుందని శంషాబాద్ ఎంపీడీవో వసంత లక్ష్మి తెలిపారు. సోమవారం ఆమె శంషాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మాట్లాడుతూ శంషాబాద్ మండలంలో 119 బీసీ బంధు లబ్దిదారుల ఎంపిక చేశామని తెలిపారు. లబ్దిదారులు కాటేదాన్‌లోని అమ్మ గార్డెన్‌కు రావాలని సూచించారు. వచ్చేటప్పుడు రెండు పాస్ ఫోటో సైజ్ ఫోటోలు, ఆన్‌లైన్ దరఖాస్తు ఫారం, ఆధార్ కార్డు వెంట తీసుకురావాలన్నారు. శంషాబాద్ మండలంలో పెద్ద తూప్ర- 15, పాలమాకుల- 13, నర్కూడ - 10 మందిని ఎంపిక చేశామని వివరించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ లబ్దిదారులకు చెక్కులు అందజేస్తారని చెప్పారు.

సీఎం కేసీఆర్ నమ్మకమే విజయం

- సంక్షేమ పథకాలతో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు
- ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో సిట్టింగ్‌లకే టికెట్లు
- సీఎం కేసీఆర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

సీఎం కేసీఆర్ నమ్మకమే విజయాన్ని వరిస్తోందని, బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలే అభ్యర్థులను గెలిపిస్తాయని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అసెంబ్లీ టికెట్ల కేటాయింపు సందర్భంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో సిట్టింగ్‌లందరికీ టికెట్లు కేటాయించిన సీఎం కేసీఆర్‌కు మంత్రి సబితా ఇంద్రారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సీఎం కేసీఆర్ నమ్మకాన్ని వమ్ము చేయకుండా విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలందరూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్నారని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించేందుకు కృషి చేస్తున్నారని, వారందరినీ ఆశీర్వదించాలని మంత్రి రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ సీఎం కేసీఆర్ వలనే సాధ్యమని ప్రజల్లో నమ్మకం ఉందన్నారు. ఫాక్స్‌కాన్ సంస్థ, మెట్రో రైలు, మెడికల్ కళాశాల లాంటి ప్రతిష్టాత్మక సంస్థలు ప్రకటించిన సీఎం కేసీఆర్ వెన్నంటే జిల్లా ప్రజలు ఉన్నారని, తప్పక బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తారనే నమ్మకం ఉందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

'ఏఎన్ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి'



నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

రెండవ ఏఎన్ఎంలను ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించాలని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం తమ సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ వికారాబాద్ పట్టణంలోని ఎన్‌టీఆర్ చౌరస్తాలో మానవహారం నిర్వహించారు. వీరికి సీఐటీయూ గౌరవ అధ్యక్షులు మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఉద్యోగ భర్తీకి ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలన్నారు. ఏఎన్ఎంలకు ప్రభుత్వమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి లలితమ్మ, స్రవంతి, పాపమ్మ, రజియా బేగం, సుజాత, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో ఆత్మస్థైర్యం నింపేందుకే ఆర్ఏఎఫ్ కవాతు





- డీఎస్పీ కరుణాసాగర్ రెడ్డి, సీఐ రాములు

నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ పట్టణంలో 99 బెటాలియన్ 65 మంది రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలతో పోలీసు కవాతు నిర్వహించారు. సోమవారం పట్టణంలోని పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమైన కవాతు తహసీల్దార్ కార్యాలయం రోడ్డు, పాత కొడంగల్, శాంతినగర్, ఆర్య నగర్, కార్గిల్ కాలనీ, ఇందిరానగర్, లాహెూటి కాలనీల్లో కొనసాగింది. శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీసు కవాతు నిర్వహించామని డీఎస్పీ కరుణాసాగర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి, సీఐ రాములులు మాట్లాడుతూ అత్యవసర సమయంలో విపత్కర పరిస్థితుల్లో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సేవలు అందించడానికి సిద్ధంగా ఉంటుందన్నారు. రాపిడ్ యాక్షన్ ఫోర్స్ అనేది విపత్కర పరిస్థితుల్లో అత్యవసర సమయంలో స్థానిక పోలీసులకు అండగా ఉండి సేవలు అందిస్తుందని తెలిపారు. రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ప్రజల్లో ధైర్యం నింపి ఆత్మవిశ్వాసం పెంపొందిన కృషి చేస్తుందన్నారు. శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రజల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు వాడవాడలో కవాతు నిర్వహించామన్నారు. ఎలాంటి కష్టాన్నైనా సమర్థవంతంగా పోలీసులు ఎదుర్కొంటారని సందేశం ఇవ్వడానికి కవాతు నిర్వహించామన్నారు. కులమతాలకతీతంగా పండుగలు నిర్వహించాలని ప్రజలకు సూచించారు. అనంతరం వాహనదారులకు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెంట్ తప్పకుండా ధరించాలని సూచించారు. వాహనాల ఇన్సూరెన్స్, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలన్నారు. కార్యక్రమంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ డీఎస్పీ జాడే రాహుల్, ఇన్‌స్పెక్టర్ సూరజ్, ఇన్‌స్పెక్టర్ ప్రకాష్ సాహెూ, ఇన్‌స్పెక్టర్ లలిత, గోపన్నారాయణ, దౌల్తాబాద్ ఎస్సై రమేష్ కుమార్, దోమ ఎస్సై రవి గౌడ్, బోంరాస్‌పేట్ ఎస్సై శంకర్, కుల్కచర్ల ఎస్సై శ్రీశైలం ఉన్నారు.

'హెూంగార్డులను పర్మినెంట్ చేయాలి'



నవతెలంగాణ-చందానగర్

హెూంగార్డులను పర్మినెంట్ చేయాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన సలహాదారులు సోమేశ్ కుమార్ కలిసి వినతిపత్రం అందించారు. తెలంగాణ రాష్ట్ర హెూంగార్డ్ సమస్యల పైన తెలంగాణ రాష్ట్ర హెూంగార్డ్స్‌కు పర్మినెంట్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని, చనిపోయిన కుటుంబాలకు ఉద్యోగం ఇవ్వాలని, రిటైర్డ్ అయిన హెూంగార్డ్స్‌కు ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందించాలని గతంలో సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. సోమేశ్ కుమార్ సైబరాబాద్ హెూంగార్డ్ అధ్యక్షులు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. దక్షిణ భారత ప్రతినిధి డాక్టర్ కొత్వాల్ దయానంద్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు హరిబాబు.మన్మధరావు తిరుపతి కుమర్ తదితరులున్నారు.

పేద విద్యార్థికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-కందుకూరు

కొత్తగూడ గ్రామానికి చెందిన పెరుమండ్ల అంజమ్మ మనుమరాలు హిమబిందు నగరంలోని విశ్వేశ్వరయ్య ఇంజి నీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతుంది. ఆ విద్యార్థిని ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం గ్రామ సర్పంచ్ సాద మల్లారెడ్డి ద్వారా తెలుసుకున్న తెలంగాణ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థ సభ్యులు రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ అధ్యక్షులు ఆంజనేయులు, సెక్రెటరీ జంగారెడ్డి, కోశాధికారి వెంకటేశ్వర్లు గుప్తా, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మల్లేష్, కందుకూరు మండల ప్రెసిడెంట్ భరత్, కొత్తగూడెం ఉపసర్పంచ్ బాలేష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

నేడు కందుకూరు మండలానికి మంత్రి రాక

- బీసీబంధు చెక్కుల పంపిణీ కార్యక్రమం
- జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి

నవతెలంగాణ-కందుకూరు

నేడు కందుకూర్ మండల కేంద్రంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి వీధిలైట్లను ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తున్నారని, అనంతరం బీసీ బంధు చెక్కులు పంపిణీ చేయనున్నట్టు జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి సోమవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. కందుకూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం టంకరి రాంరెడ్డి ఫంక్షన్ హాల్‌లో మంత్రి సబితా ఇంద్రారెడ్డి బీసీబంధు లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వీఆర్‌వన్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

- అస్మథ్‌పూర్ సర్పంచ్ నౌసు ప్రవీణ్ కుమార్
- చాంద్‌ఖాన్‌గూడలో సీసీరోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-మంచాల

వీఆర్‌వన్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని అస్మథ్‌పూర్ సర్పంచ్ నౌసు ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని అస్మథ్‌పూర్ అనుబంధ గ్రామమైన చాంద్‌ఖాన్‌గూడ ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో వీఆర్‌వన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వీఆర్ వన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత తాగునీటి సరఫరా, వైద్య శిబిరం, ఆలయాభివృద్ధి పనులు, విద్యార్థులకు ప్రోత్సాహక బహు మతులు మొదలుగు కార్యక్రమాలు చేపడుతున్నారని చెప్పారు. అందులో భాగంగానే చాంద్ ఖాన్‌గూడ ఆంజనేయ స్వామి దేవాలయంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మాదం అండాలు, ఫౌండేషన్ ఆర్గనైజర్ ఆశ్వాల బాల్ రాజ్, చంద్‌ఖాన్‌గుడ యువతరం యూత్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు గోడుగు యాదయ్య, మాదం కృష్ణ, గంట జంగయ్య తదితరులు ఉన్నారు.

పశువులకు గాలికుంటు నివారణా టీకాలు వేయించాలి : సర్పంచ్



నవతెలంగాణ-శంకర్‌పల్లి

పశువులకు గాలికుంటు నివారణా టీకాలు తప్పనిసరిగా వేయించాలని మాసాన్నిగూడ సర్పంచ్ కొత్తపల్లి రాములు అన్నారు. సోమవారం శంకర్పల్లి మండలంలోని మాసానుగూడ గ్రామంలో పశువులకు నట్టల నివారణా మందులు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గాలికుంటు టీకాల క్యాంపును గ్రామంలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వ్యాధి సోకిన పశువుల్లో తీవ్ర నీరసం, నోట్లో పుండ్లు లాంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. రైతులు పశువుల పట్ల జాగ్రత్తలు పాటించాలన్నారు. పశువులకు ఎలాంటి వ్యాధులు వచ్చినా వెంటనే పశువైద్యాధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

పశువులకు వ్యాధులు వ్యాపించకుండా చూసుకోవాలి

- రేగడి దోసాడా పశువైద్యులు చంద్రశేఖర్‌రెడ్డి



నవతెలంగాణ-షాబాద్

పశువులకు వ్యాధులు వ్యాపించకుండా రైతులు రక్షణ చర్యలు చేపట్టాలని రేగడి దోస్వాడ పశు వైద్యులు చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. సోమవారం షాబాద్ మండల పరిధిలోని బొబ్బిలిగామ గ్రామంలో పశు వైద్య శిబిరం ఏర్పాటు చేసి, పశువులకు గాలికుంటు, నట్టల నివారణా మందులు, టీకాలు వేశారు. అలాగే గర్భకోశ వ్యాధులు వచ్చిన పశువులను పరీక్షించి, చికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ.. పశువులకు వచ్చే వ్యాధులపై రైతులకు అవగాహన ఉండి ఎప్పటికప్పుడూ జాగ్రత్తలు పాటించాలన్నారు. పాడి పశువులకు వ్యాపించే వ్యాధులు నిర్లక్ష్యం చేస్తే పాడి ఉత్పత్తి తగ్గడమే కాకుండా వ్యాధి విజృంభించి, పశువులు మృత్యువాత పడే ప్రమాదం వాటిల్లుతుందన్నారు. రైతులు పశువుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ఎప్పటికప్పుడూ వైద్యాధికారుల సలహాలు, సూచనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో (డిఎల్‌డీవో)రంగారెడ్డి జిల్లా పశు గణాభివృద్ధి వైద్యురాలు కవిత, వైద్యసిబ్బంది కృష్ణమూర్తి, శ్రీను, గోపాలమిత్ర విద్యాసాగర్ పాల్గొన్నారు.

న్యాయం చేయాలని తహసీల్దార్‌కు విజ్ఞప్తి

- 16 గుంటల భూమి డబుల్ రిజిస్ట్రేషన్‌పై ప్రశ్నిస్తే, చంపుతానని బెదిరింపులు : బాధితురాలు లక్ష్మి

నవతెలంగాణ-మొయినాబాద్

గ్రామ సర్పంచ్ హెూదాతో చిన్నన్న తమ భూమిని అక్రమంగా వేరొకరికి రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారని ఈ అన్యాయాన్ని ఆపి తమకు న్యాయం చేయాలని బాధితులు లక్ష్మి మొయినాబాద్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. సోమవారం మండల కేంద్రంలోని మోత్కుపల్లి గ్రామానికి చెందిన కోర్డుటి లక్ష్మి మాట్లాడుతూ 2002 లో 116 సర్వే నెంబర్‌లో 16 గుంటల భూమి కొనుగోలు చేశానని, అదే సర్వే నెంబర్‌లో గ్రామ సర్పంచ్ రత్నం రామచందర్ అనే వ్యక్తి దగ్గర 16 గుంటలు కొనుగోలు చేసి, 2008లో మణిక్యమ్స్ శ్రీనివాస్ అనే వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేశారని అన్నారు. మళ్లీ అదే భూమిని లలిత అనే మరో వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేసి తమకు అన్యాయం చేయాలని ధరణి మార్పుల సమయంలో లక్ష్మి అనే తనకు సంబంధించిన భూమిని లలిత అనే వ్యక్తి భూమిగా రికార్డు చేయించారని తెలిపారు. వారం క్రితం బ్యాంక్ లోన్ నిమిత్తం బ్యాంక్‌కు వెళ్లగా తన పేరుపై ఆ భూమి లేదని వారు తేలుపడంతో ఏం జరిగిందని పహనీలు, రికార్డులు చెక్ చేసినట్టు తెలిపారు. ఈ విషయంపై శ్రీనివాస్‌ను అడగగా తనకు భూమి అమ్మకం చేసిన గ్రామ సర్పంచ్‌ను అడగగా, ఆయన నిర్లక్ష్యంగా అప్పుడు అలా జరిగిందని సమాధానం చెబుతున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయనను గట్టిగా నిలదీయడంతో 'నన్ను నా కొడుకు వేణును చేయింపుతానని బెదిరిస్తున్నారని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న శ్రీనివాస్ కలెక్టర్ కార్యాలయంలో భూమి మార్పులకు వినతి పెట్టుకోగా నాపేరు మీద అక్రమంగా లలితకు ధరణిలో రాయించిన భూమి మరొక వ్యక్తికి అమ్ముమాపాలని ప్రయత్నిస్తున్నారని ఆమె తెలిపారు. కావున మోత్కుపల్లి గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 116,లో ఎలాంటి రిజిస్ట్రేషన్ జరుగకుండా ఆపి, తమకు న్యాయం చేయాలని బాధితురాలు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అందుకు మండల తహసీల్దార్ సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు.

అనుబంధ గ్రామాన్ని పట్టించుకోరా?

- సీసీ రోడ్లు, అండర్ డ్రయినేజీ నిర్మాణ పనులు నిల్
- సమస్యల వలయంలో నజిబ్‌నగర్ గ్రామం
- పిచ్చి మొక్కలతో విజృంభిస్తున్న దోమలు, పాములతో భయాందోళనకు గురువుతున్న స్థానికులు
- పట్టపగలు వెలిగే వీధిదీపాలు
- వృథాగా పారుతున్న 'భగీరథ' నీరు
- గ్రామకఠంలో కబ్జాలు
- పలు సమస్యలపై విన్నవించుకున్నా పట్టించుకోని సర్పంచ్





నవతెలంగాణ-మొయినాబాద్

గ్రామాన్ని అభివృద్ధి పరచి గ్రామస్తుల సౌకర్యార్థం, ఇచ్చిన హామీలను నెరవేర్చడం గ్రామ సర్పంచ్ బాధ్యత. కానీ మొయినాబాద్ మండలంలోని కాశింబౌలీ సర్పంచ్ అనుబంధ గ్రామమైన నజిబ్‌నగర్ లో గ్రామస్తుల సమస్యలు అస్సలు పట్టించుకోవడం లేదు. గ్రామంలోని సమస్యలు పరిష్కరించాలని సర్పంచ్ దృష్టికి తీసుకెళ్తే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. గ్రామ సర్పంచ్ అన్న ఈ విషయాన్నే మరిచారని పలువురు విమర్శిస్తున్నారు. అనుబంధ గ్రామమైన నజిబ్‌నగర్ అభివృద్ధికి నిధులు కేటాయించడం లేదన్నారు. గ్రామంలో ఇండ్ల పక్కన పిచ్చి మొక్కలు, గడ్డి ఉండటంతో పురుగులు, పాములు వస్తున్నాయని స్థానికులు భయాందోళనకు గురువుతున్నారు. దోమలు విజృంభిస్తున్నాయని దీంతో పలువురు అనారోగ్య పాలవుతున్నారని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. అంతేకాకుండా కాలనీల్లో రోడ్లపైన మురుగు నీరు ఏరులై పారుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఈ మురుగుతో కాలనీల్లో బురద మయంగా మారడంతో పాదాచారులు, వాహన దారులకు ఇబ్బంగా మారుతోంది. ఈ విషయంపై సీసీరోడ్లు, అండర్ డ్రయినేజీ నిర్మాణ పనులు చేపట్టాలని సర్పంచ్‌ను కోరగా, తమ గ్రామానికి నిధులు కేటాయించడం లేదని చెబుతున్నట్టు పలువులు వెల్లడించారు. భగీరథ వాటర్ పైప్ లీకేజీ కావడంతో నీరంతా వృథాగా పోతుంది. ఈ విషయంపై సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించు కోవడం లేదని గ్రామస్తులు దుయ్యబడుతున్నారు. అలాగే గ్రామంలో గ్రామకఠం భూమిని అక్ర మార్కులు కబ్జా చేస్తున్నారని ఫిర్యాదు చేసినా అవేవి పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. అక్రమ కబ్జాల్లో సర్పంచ్‌కు కూడా అక్రమదారుల నుంచి పెద్ద మొత్తంలో ముట్టజెబుతున్నారని గ్రామస్తుల గుస గుసలు వినిపిస్తున్నాయి. కబ్జాదారులతో చేతులు కలిపి గ్రామాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారని, కబ్జాదారులు అంతా మేం చూసుకుంటాం మీరు గ్రామానికి రానవసరం లేదనీ భరోసానివ్వడంతోనే సర్పంచ్ అటు వైపు కూడా కన్నెత్తి చూడరని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. పాలన కాలం ముగిసే సమయంలోనైనా అనుబంధ గ్రామంపై కూసింత ప్రేమ చూపి అభివృద్ధి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి



సర్పంచ్ గ్రామస్తుల సమస్యలు అస్సలు పట్టించు కోవడం లేదు. నాలుగేండ్ల పాలన లో సీసీ రోడ్లు, అండర్ డ్రయినేజీ నిర్మాణ పనులు చేపట్టలేదు. కాలనీల్లో పిచ్చిగడి, మొక్కలు ఏపుగా పెరగడంతో దోమలు విజృంభిస్తున్నాయి. ఆన్‌ఆఫ్ లేక పగటిపూట విద్యుత్ దీపాలు వెలుగుతున్నాయి. గ్రామస్తులకు ఎద్దైన సమస్య వస్తే, మేమే పరిష్కరించుకోవాల్సి వస్తుంది. భగీరథ నీరంతా వృథాగా పోతుందని సర్పంచ్‌కు చెబుతున్నా పట్టించుకోరు. ఇప్పటికైనా సర్పంచ్ స్పందించి గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి.

సోమా అవినాష్ ,గ్రామస్తులు

ఇండ్ల స్థలాలు / గుడిసెలు



ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ కందుకూరు ఆర్డీవోకు వినతి అందజేత

గుడిసెలు వేసుకున్న ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దుబ్బాక రామచందర్
- కందుకూరు ఆర్డీవోకు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-కందుకూరు

గుడిసెల పోరాటంలో పాల్గొని గుడిసెలు వేసుకున్న ప్రతి ఒక్కరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దుబ్బాక రామచందర్ అన్నారు. సోమవారం కందుకూర్ ఆర్డీవో సూరజ్ కుమార్‌కు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుద్దీరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలామంది నిరుపేదలు కందుకూరు చౌరస్తాలో కిరాయి ఇండ్లలో ఉంటున్నారని, చాలామంది చిన్న చిన్న పనులు చేసుకుని కాలం వెళ్లదీస్తూ, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని అన్నారు. వారందరికీ న్యాయపరంగా ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు. గుడిసె పోరాటంలో పాల్గొన్న వారందరికీ ఇండ్ల స్థలాలు చూయించి, ఇండ్ల పట్టా సర్టిఫికెట్లు అందజేయాలని డిమాండ్ చేశారు. పేదలపై ప్రత్యేక దృష్టి కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు అంకగాళ్ల కుమార్, సీఐటీయూ మండల కన్వీనర్ బుట్టి బాలరాజు, నాయకులు గాదె కుమార్, ఎం.యాదయ్య, శేఖర్ ,కుమార్ పాల్గొన్నారు.

ధరణి భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్‌కు వినతి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రావుల జంగయ్య



నవతెలంగాణ-మంచాల

కొన్నినెలలుగా పెండింగ్‌లో ఉన్న ధరణి భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రావుల జంగయ్య డిమాండ్ చేశారు. సోమవారం రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణీలో జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసైండ్, సీలింగ్, బోరంబోకు భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలన్నారు. పేర్లు తప్పుగా ఉన్నాయనీ, విస్తీర్ణం ఎక్కువ, తక్కువలు ఉన్నాయని చాలా మంది రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వలేదన్నారు. ఇలాంటి సమస్యల పరిష్కారానికి 8 నెలల క్రితం రైతులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. కానీ ఏ ఒక్క రైతు సమస్య కూడా పరిష్కారం కాలేదన్నారు. ఈ సమస్యలపై తహసీల్దార్‌ను అడిగితే కలెక్టర్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్నాయని చెబుతున్నారని అన్నారు. కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో జాయింట్ కలెక్టర్‌కు ధరణి సమస్యలు పరిష్కరించలని వినతిపత్రం అందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు లెనిన్, డీవైఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు ఆవుల వినోద్ కుమార్ తదితరులు ఉన్నారు.

సబండ వర్గాల అభివృద్ధే బీఆర్ఎస్ లక్ష్యం

- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- బీజేపీ, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ-యాచారం

సబండ వర్గాల అభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం యాచారం మండల పరిధిలోని మాల్, నల్లవెల్లి గ్రామాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. వారికి కండువా కప్పి, సాదారణంగా పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అధిక సంఖ్యలో పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్క కుటుంబం ఏదో ఒక రూపంలో లబ్దిపొందుతున్నట్టు వెల్లడించారు. పార్టీలో చేరిన మైనార్టీలకు, ఇతర నాయకులకు సముచిత స్థానం లభి స్తుందని వివరించారు. మైనార్టీ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కట్టు బడి ఉందని స్పష్టం చేశారు. నల్లవెల్లి గ్రామ కబరస్థాన్ ప్రహ రీకి రూ.10 లక్షల ప్రొసీడింగ్ ను అందజేసినట్టు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో బీజేపీ మండల వైస్ ప్రెసిడెంట్ మండడి ప్రశాంత్ రెడ్డి, బీజేపీ బూత్ అధ్యక్షుడు గేనమొని రమేష్, నల్లవెల్లి గ్రామానికి చెందిన దొడ్డమోని మహేష్, కుర్రోజు బ్రహ్మచారి, ఎండి మోహిని, ఎండి దస్తగిరి, ఎండి జావిద్ తదితరులు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్, నాయకులు యాదయ్యగౌడ్, పీఎసీఎస్ వైస్ చైర్మన్ యాదయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్, జిల్లా రాములు, లక్ష్మీపతి గౌడ్, శివ, రవి తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీలో హెచ్ఆర్ఏ పరిధిని 25 కిలో మీటర్లకు పెంచాలి

- పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షులు కన్నయ్యగారి గోవర్ధన్‌యాదవ్



నవతెలంగాణ-శంకర్‌పల్లి

నూతన పీఆర్సీలో హెచ్ఆర్ఏ పరిధిని 25 కిలో మీటర్లకు పెంచాలని పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షులు కన్నయ్యగారి గోవర్ధన్‌యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శంకర్‌పల్లి మండలంలో పీఆర్టీయూ టీఎస్ రంగారెడ్డి జిల్లా శాఖ సభ్యత్వ నమోదు వారోత్సవాల సందర్భంగా జడ్పీహెచ్ఎస్ బాలికల శంకర్‌పల్లి, జడ్పీహెచ్ఎస్ బాలుర శంకర్‌పల్లి జడ్పీహెచ్ఎస్ పర్వేద, జడ్పీహెచ్ఎస్ టంగుటూరు జడ్పీహెచ్ఎస్ మహారాజ్ పేట్, జడ్పీహెచ్ఎస్ ప్రొద్దుటూరు, జడ్పీహెచ్ఎస్ జన్వాడ, జడ్పీహెచ్ఎస్ కొత్తపల్లి పాఠశాలలోనూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర జిల్లాల నుంచి రంగారెడ్డి జిల్లాలోకి వచ్చే అక్రమ బదిలీలు వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. లేనియెడల పీఆర్టీయూ టీఎస్ రంగారెడ్డి జిల్లా శాఖ పక్షాన పోరుబాట తప్పదని హెచ్చరించారు. పీఆర్సీ కమిషన్ వెంటనే వేయాలని మధ్యంతర భృతి ప్రకటించాలని కోరారు. వర్క్ అడ్జస్ట్‌మెంట్ నిలిపి, రేషనలైజేషన్ చేసి బదిలీలు, పదోన్నతులు చేపట్టాలన్నారు. పెండింగ్ బిల్లులు అన్నీ ఆగస్టు లోపు చెల్లించాలన్నారు. లేనిపక్షంలో పోరుబాటకు సిద్ధంగా ఉన్నామన్నారు. 2002 -2003 సీపీఎస్ ఉపాధ్యాయులకు ఓపీఎస్ సాధిస్తామని తెలిపారు. ఈహెచ్ఎస్ కార్డు అన్ని ఆస్పత్రులలో పటిష్టంగా అమలయ్యేలా కృషి చేస్తామన్నారు. పీఈటీ పండిట్ పోస్టులు అప్ గ్రేడేషన్, బదిలీలు ప్రమోషన్స్, 317 జీవో ద్వారా ఇబ్బందులు ఎదుర్కొన్న ఉపాధ్యాయులు ఆ సమస్యలను సాధిస్తామన్నారు. రానున్న శాసనసభ ఎన్నికల కన్నా ముందే పైన సమస్యలు ప్రభుత్వం పరిష్కరించకపోతే ప్రభుత్వంతో పోరాడి ఉపాధ్యాయుల హక్కులు కాపాడు కుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు రాజశేఖర్, గౌరవ అధ్యక్షులు బాల రాజు, ప్రధాన కార్యదర్శి రాములు, రాష్ట్ర బాధ్యులు రవికాంత్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మాణిక్యం, మల్లేష్ అంజి రెడ్డి ఆరీఫ్ పాషా, మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్, షాబాద్ మండల అధ్యక్షులు సుదర్శన్, మొయినాబాద్ మండల అధ్యక్షులు జక్కని బందయ్య, సీపీఎస్ నాయకులు తాహేర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో మంచిరెడ్డి కిషన్‌రెడ్డిదే గెలుపు

- బీఆర్ఎస్ మండలాధ్యక్షులు చీరాల రమేష్



నవతెలంగాణ-మంచాల

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిదే గెలుపు అని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చీరాల రమేష్ అన్నారు.. సోమవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేరు సీఎం కేసీఆర్ ప్రకటించిన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయనను కలిసి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గడిచిన పదేండ్ల కాలంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ రూపురేఖలు మార్చి వివిధ విద్య సంస్థలు, ఐటీ పార్కులు నిర్మించి, ఎంతో మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా యువతకు ఉపాధి కల్పించిన అభివృద్ధి ప్రదాత మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి మళ్లీ టికెట్ ఇచ్చి బరిలోకి నిలిపినందుకు సీఎం కేసీఆర్‌కుక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కాట్రోత్ బహదూర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ జానీ పాషా,నాయకులు ఆకారం కృష్ణ, చింతక్రింది వీరేష్, బైకనీ మహేందర్ యాదవ్, నూకం కేశవ్, సుంకరి నిఖిల్ గౌడ్, నూతన గంటి రాము, రావుల రజనీ తదితరులు ఉన్నారు.



చేవెళ్ల ఎమ్మెల్యే టికెట్ యాదయ్యకు రావడం పట్ల కార్యకర్తల హర్షం

నవతెలంగాణ-శంకర్‌పల్లి

చేవెళ్ల నియోజకవర్గం టికెట్ ఎమ్మెల్యే కాలె యాదయ్యకు కేటాయించి నందున సోమవారం శంకర్‌పల్లి ప్రధాన చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హర్షం వ్యక్తం చేస్తూ టపాకాయలు కాల్చి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు కావలి గోపాల్, మున్సిపల్ అధ్యక్షుడు వాసుదేవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కురుమ వెంకటేష్, సింగిల్ విండో చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి, మహారాజ్‌పేట్ గోపులారం గ్రామాల సర్పంచులు దోసాడ నరసింహారెడ్డి, పొడవు శ్రీనివాస్, గాజులగూడ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, చెరిగూడ సర్పంచ్ సత్యనారాయణ, ఉప సర్పంచ్ ఇంద్రసేనారెడ్డి, అధ్యక్షుడు షేక్ ఫరీద్, నాయకులు సామయ్య రాజు, ఒగ్గు అంజయ్య, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే కృషి

- రోడ్ల విస్తరణ పనులకు రూ.9.75లక్షలు మంజూరు
- బీఆర్ఎస్ మండలాధ్యక్షులు చీరాల రమేశ్, ఎంపీపీ జటోత్ నర్మదాలచ్చిరాం



నవతెలంగాణ-మంచాల

అభివద్ధే లక్ష్యంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కృషి చేస్తున్నట్టు బీఆర్ఎస్ మండలాధ్యక్షులు చీరాల రమేష్, ఎంపీపీ జటోథ్ నర్మదలచ్చిరాం తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, రోడ్ల విస్తరణకు రూ.9 కోట్ల 75 లక్షలు నిధులు విడుదల చేసిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి మండల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి ప్రగతి నివేదన యాత్రలో గ్రామగ్రామాన తిరిగి, గ్రామాల్లో నెలకొన్న సమస్యలు వెలికి తీస్తూ అధికార, ప్రతిపక్ష పాత్ర పోషించినట్టు తెలిపారు. అంతేకాకుండా ఆ యాత్రలో ఇచ్చిన హామీలకు ఎమ్మెల్యే ఎస్‌డీఎఫ్ నిధులు మంజూరు చేసినట్టు చెప్పారు. ఇందులో భాగంగానే మండలంలోని అన్ని గ్రామాల్లో రూ.2.56 లక్షల నిధులు మంజూరు చేసినట్టు వెల్లడించారు. చిత్తా పూర్ రోడ్డు వైండింగ్‌కు రూ.3 లక్షల10 వేలు, మంచాల నుంచి జపాల్ రోడ్డు వైండింగ్‌కు రూ. 4 లక్షల 9 వేల నిధులు కేటాయించినట్టు తెలిపారు. వివిధ గ్రామాల్లో అండర్ డ్రయినేజీ, రోడ్డు సమస్యలు పరిష్కరిస్తామని బీఆర్ఎస్ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే మంచి కిషన్‌రెడ్డి నిధులు కేటాయించి, అభివృద్ధికి సహకరించడంతో పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య పీఏసీఎస్ చైర్మన్ బుస్సు పుల్లారెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కాట్రోత్ బహదూర్ తదితరులు ఉన్నారు.

గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి

- సర్పంచ్ దోసాడ నరసింహారెడ్డి



నవతెలంగాణ-శంకర్‌పల్లి

మహారాజ్‌పేట్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్టు సర్పంచ్ దోసాడ నరసింహారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మహారాజుపేట్ గ్రామపంచాయతీలో నిర్వహించిన పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుజాత నరసింహచారి, వార్డు సభ్యులు రాధిక, జంగమ్మ, బద్రి శ్రీకాంత్, బద్రి శ్రీనివాస్, పంచాయతీ సెక్రటరీ రమ్య తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత చదువుకు ఆర్థికసాయం



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో సోమవారం ఎగిలి శెట్టి లక్ష్మీ తన భర్త శేఖర్ అనారోగ్యంతో (కిడ్నీ) బాధపడుతూ పిల్లల చదువుకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడు. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్‌ను కలిశారు. సమస్యను తెలుసుకున్న జడ్పీటీసీ విద్యార్థి మనోజ్ కుమార్ 10వ తరగతి, జోష్ణ 9వ తరగతి చదువుతున్నారు. వీరి చదువుల కోసం తన ట్రస్టు ద్వారా రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో పురం శేఖర్ రెడ్డి, మనోహర్, రుద్రాక్షల శీను, మబ్బు సాయిలు ఎమ్మార్పీఎస్ నాయకులు వీరస్వామి గౌడ్ ,మురళి తదితరులు పాల్గొన్నారు.

వివాహేతర కేసులో నిందితుడికి పదేళ్ల జైలు శిక్ష

నవతెలంగాణ-కొత్తూరు

వివాహేతర సంబంధం పెట్టుకొని నిరంతరం భార్యని వేధించడంతో ఆ ఇల్లాలు తన కూతురుతో సహా క్వారీ గుంతల పడి చనిపోయిన ఘటనలో నిందితుడికి కోర్టు 10 ఏళ్ల జైలు శిక్ష విధించింది. సీఐ శంకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొడిచర్ల తండాకు చెందిన పాతల్వాత్ రాజు ఏడు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. కొన్ని సంవత్సరాలు వీరు అన్యోన్యంగానే ఉన్నప్పటికీ వీరి జీవితంలోకి మరొక స్త్రీ రావడంతో తరచుగా అతడు భార్య స్వర్ణను వేధించడం మొదలుపెట్టాడు. దీంతో భర్త వేధింపులు భరించలేక 2021లో ఆమె తన కూతురుతో సహా క్వారీ గుంతలో పడి చనిపోయింది. భర్త రాజు వేధింపుల వల్లే తన కూతురు మనవరాలు చనిపోయారని మృతురాలి తల్లి శాంతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. సోమవారం షాద్‌నగర్ కోర్టు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి నిందితుడు రాజుకి 10 సంవత్సరాల జైలు శిక్షతోపాటు పదివేల రూపాయల జరిమానా విధించింది.

నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులుగా వినయ్‌రెడ్డి నియామకం

- పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన వినయ్ రెడ్డి



నవతెలంగాణ-గండిపేట్

నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులుగా తమ్ము నూరి వినయ్ రెడ్డిని నియమించారు. సోమవారం కాంగ్రెస్ జిల్లా కమిటీ తరపున వినయ్ రెడ్డి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గండిపేట్ మండలం, నార్సింగి మున్సిపాలిటీ మంచిరేవుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు వినయ్ రెడ్డికి నార్సింగి మున్సిపల్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులుగా నియమిస్తున్నట్లు కాంగ్రెస్ జిల్లా కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వినయ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానం తమను గుర్తించి యూత్ అధ్యక్షులుగా నియమించినందుకు పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డికి, జిల్లా యూత్ అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో రాజేంద్రనగర్ నుంచి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకునేందుకు తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ ఇచ్చిన పిలుపులో పాల్గొని ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ఓడించడం కోసం ప్రతి ఇంటికి వెళ్లి వివరిస్తామని తెలిపారు. కేసీఆర్ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాజేంద్ర నగర్ కాంగ్రెస్ అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని తెలిపారు.

తాటిచెట్టు పైనుంచి జారిపడి గీత కార్మికుడు మృతి

- బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందజేసిన గౌడ సంఘం నాయకులు

నవతెలంగాణ-ఆమనగల్






కడ్తాల్ మండలంలోని చరికొండ గ్రామానికి చెందిన గీత కార్మికుడు కొప్పుల అబ్బయ్య రోజూ మాదిరిగా కల్లు తీస్తూ సోమవారం ఉదయం తాటిచెట్టు పైనుంచి జారిపడి ఘటన స్థలంలోనే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గౌడ సంక్షేమ సంఘం తాలూకా చుక్క అల్లాజీ గౌడ్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లు గౌడ్, కడ్తాల్ మండల గౌడ సంఘం అధ్యక్షులు మాలె మల్లేష్ గౌడ్ తదితరులు అబ్బయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి గౌడ సంక్షేమ సంఘం తరపున రూ.10 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈకార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు గణేష్ గౌడ్, లింగం గౌడ్, శ్రీశైలం గౌడ్, రాములు గౌడ్, సర్పంచ్ భారతమ్మ నర్సింహ గౌడ్, ఎంపీటీసీ అద్దాల రాములు గౌడ్, యాదయ్య గౌడ్, ముచ్చం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ మంచిరెడ్డికే ఛాన్స్

నాల్గోసారి బరిలోకి..



ఎన్నికల సమరానికి సీఎం కేసీఆర్ అందరికంటే ముందే సిద్ధమయ్యారు. తమ పార్టీ అభ్యర్థులను ప్రకటించి ప్రతిపక్షాలకు షాక్ ఇచ్చారు. ఇక ఏ క్షణాన ఎన్నికలు నిర్వహించినా ఎదుర్కొనేందుకు పార్టీ అభ్యర్థులకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఇక ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖరరావు తన మార్క్ రాజకీయాలతో పార్టీ అభ్యర్థులను ముందుగానే ప్రకటించారు. అందులో భాగంగానే ఇబ్రహీంపట్నంలో పోటీ చేసే బీఆర్ఎస్ అభ్యర్థి మొదటి విడతలోనే ప్రకటించడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వ్యక్తం అవుతున్నాయి. కేసీఆర్‌కు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని అభినందనలతో ముంచెత్తుతున్నారు. మంచిరెడ్డి కిషన్‌రెడ్డి నాలుగో సారి బరిలో నిలుస్తుండటంతో గెలుపుపై భారీ ఆశలు పెట్టుకున్నారు. కేసీఆర్ నాయకత్వంలో ఈ సారి గెలిస్తే నూతన ప్రభుత్వం ఏర్పడితే.. ఆ కొత్త మంత్రివర్గంలో తనకు చోటు వస్తుందన్న ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. రంగారెడ్డి జిల్లాలో సీనియర్ ఎమ్మెల్యేగా మంచిరెడ్డికి ముద్ర ఉంది. కేసీఆర్ మొదటి ప్రకటనతోనే అభ్యర్థి ఖరారు కావడంతో ప్రచారంలోకి వెళ్లడమే తరువాయి అన్నట్లుగా మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి





- హ్యాట్రిక్ విజయంపై కిషన్‌రెడ్డి ఆశలు
- జిల్లాలో సీనియర్ ఎమ్మెల్యేగా ముద్ర
- కొత్త మంత్రివర్గంలో చోటుపై గంపెడాశలు
- కేసీఆర్ మొదటి ప్రకటనలోని అభ్యర్థిత్వం ఖరారు
- హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

2023 డిసెంబరులోగా ఎన్నికలు నిర్వహించాలన్న ఎన్నికల కమిషన్ సంకేతాలతో అధికార బీఆర్ఎస్ పార్టీ ముందుగానే ఎన్నికల శంఖారావాన్ని పూరించింది. కేసీఆర్‌కు కలిసి వచ్చే సంఖ్యలతో ఆ పార్టీ అభ్యర్థులను ప్రకటించారు. అందులో రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థిత్వంపై ఉన్న అపోహలను పటాపంచలు చేస్తూ మరోసారి మంచిరెడ్డి కిషన్ రెడ్డి వైపే మొగ్గు చూపారు. ఇక నాలుగో సారి మంచి బరిలో దిగనున్నారు. ఇబ్రహీంపట్నం ఎస్సీ రిజర్వేషన్ నుంచి జనరల్ స్థానంలోకి మారిన తర్వాత 1999లో జరిగిన ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం టీడీపీ అభ్యర్థిగా బరిలోకి నిలిచారు. సీపీఐ(ఎం) మద్దతుతో ఆయన విజయం సాధించారు. అనంతరం 2014 తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం జరిగిన ఎన్నికల్లోనూ మరోసారి టీడీపీ అభ్యర్థిగా రెండోసారి పోటీ చేసి విజయం సాధించారు. 2015 మే నెలలో ఆయన కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ప్రధానంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధి కోసమే పార్టీ మారుతున్నట్లు ఆ సందర్భంగా ప్రకటించారు. ఇబ్రహీంపట్నానికి సాగునీరు తేవడమే లక్ష్యంగా ఆ రోజు ప్రకటించారు. 2018లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేశారు. కాంగ్రెస్ బలపర్చిన బీఎస్పీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డిపై 376 స్వల్ప ఓట్ల తోనే బయటపడ్డారు. ఇక త్వరలోనే జరగనున్న ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ అభ్యర్థిగా మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడంతో ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గత సంవత్సర కాలంగా మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఎన్నికల వాతావరణ తలపించే విధంగా కార్యక్రమాలు చేపట్టారు. విజయం తనసొంతం అన్నట్లుగా తన ప్రచార పర్వాన్ని కొనసాగించారు. ఆయన కుమారుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి సుమారు మూడు మాసాల పాటు నియోజకవర్గ వ్యాప్తంగా పాదయాత్ర నిర్వహించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి ఫలాలను ప్రజలకు వివరిస్తూనే.. వచ్చే ఎన్నికల్లో మరోసారి మంచిరెడ్డి కిషన్ రెడ్డిని గెలిపించాలని ఆ సందర్భంగా నియోజవర్గాన్ని చుట్టారు. ఇదే తరుణంలో నియోజకవర్గ కేంద్రంలో యువజన విభాగం ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభలు నిర్వహించి ప్రభుత్వ ఆకాంక్షలు ప్రజల్లోకి తీసుకుపోయారు.

మంచిరెడ్డి కిషన్ రెడ్డి బయోడేటా

మంచిరెడ్డి కిషన్ రెడ్డి స్వగ్రామమైన ఇబ్రహీంపట్నం మండలం వెలిమినేడులో 1953 ఏప్రిల్ 11వ తేదీన జన్మించారు. నిజాం కళాశాలలో బీఏ వరకు విద్యాభ్యాసం చేశారు. చిన్నతనంలోనే రాజకీయాల్లో అరంగేట్రం చేసిన కిషన్ రెడ్డి 1982లోనే సర్పంచ్‌గా పోటీ చేసి విజయం సాధించారు. 1982 నుంచి 1985 వరకు గ్రామ సర్పంచిగా పని చేశారు. 1985 నుంచి 1990 వరకు సొసైటీ చైర్మన్‌గా, డీసీసీబీ డైరెక్టర్‌గా పని చేశారు. 2002 నుంచి 2004 వరకు టీడీపీ ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా పని చేశారు. అదే విధంగా 1994 నుంచి 2004, 2012 నుంచి 2015 వరకు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పని చేశారు. 2001 నుంచి 2004 వరకు మలక్‌పేట అసెంబ్లీ టీడీపీ ఇన్‌చార్జిగా వ్యవహరించారు. 2009 నుంచి ఇబ్రహీంపట్నం రాజకీయాల్లో కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేతో పాటు బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతున్నారు.

ఇబ్రహీంపట్నంలో భారీ ర్యాలీ

మరోసారి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ అభ్యర్థి ప్రకటించడంతో ఆ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు ఇబ్రహీంపట్నం క్యాంపు కార్యాలయంలో మంచిరెడ్డి కిషన్ రెడ్డిని కలిసి అభినందనలు తెలిపారు. ఆయన సతీమణి ముకుంద రెడ్డిని యువజన విభాగం కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇబ్రహీంపట్నం క్యాంపు కార్యాలయం నుంచి ఇబ్రహీంపట్నం వీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించి హర్షం వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని మరోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించుకుంటామని నినాదాలతో హోరెత్తించారు.

అక్రమ నిర్మాణాలు కూల్చివేత

- వివక్షత చూపుతున్నారన్న భోగ మల్లయ్య
- భార్యాభర్తలు ఇద్దరు ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-కేశంపేట

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట పంచాయతీ రోడ్డును ఆక్రమించుకొని అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను సోమవారం పంచాయతీ సిబ్బంది తొలగించారు. గ్రామానికి చెందిన భోగ మల్లయ్య గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా రోడ్డుపైన రేకుల షెడ్డు నిర్మించాడు. గ్రామ కార్యదర్శి రెండు సార్లు నోటీసులు జారీ చేసిన స్పందించకపోవడంతో సోమవారం పంచాయతీ సిబ్బంది జెసిబి సహాయంతో తొలగించారు. నేను ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టలేదని తన ఇంటి ఆవరణలోనే రేకుల షెడ్డు నిర్మించుకున్నట్లు మల్లయ్య తెలిపారు. గ్రామంలో అక్రమ నిర్మాణాలు చాలా జరుగుతున్న గ్రామ సర్పంచ్ గాని, పంచాయతీ కార్యదర్శి గాని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తనపై వివక్షత చూపుతూ కక్ష సాధింపుతోనే రేకుల షెడ్డును తొలగించారని మల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో అక్రమ నిర్మాణలకు పాల్పడిన ఏఒక్కరికి నోటీసులు పంపకుండా, నిర్మాణాలను కూల్చకుండా మారేకుల షెడ్డును కూల్చడం సరికాదన్నారు. ఇట్టి విషయంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు మల్లయ్య తెలిపారు. ఇంటి ముందు నిర్మించుకున్న రేకుల షెడ్డును గ్రామపంచాయతీ పాలకవర్గం కూల్చివేయడంతో భావోద్వేగానికి గురైన భోగ మల్లయ్య అతని భార్య ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించారు. మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్మికులు బాధితులను అడ్డుకొని పోలీసులకు అప్పగించారు.





ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆత్మహత్యయత్నం చేస్తున్న బాధితులు



కురుమ కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలి

- బండ్లగూడలో సభ్యత్వ నమోదు
- కురుమ సంఘం అధ్యక్షులు తాండ్ర రమేష్

నవతెలంగాణ-గండిపేట్

కురుమ కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలని కురుమ సంఘం అధ్యక్షులు తాండ్ర రమేష్ అన్నారు. సోమవారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ సంధ్యానగర్ కాలనీలో కురుమ సంఘం అసోసియేషన్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తమ ప్రాంతాల్లో నివసిస్తున్న కుర్మా కులస్తులందరికీ సంఘం పైన అవగాహన చేయాలన్నారు. సభ్యులందరికీ డిజిటల్ ఐడి కార్డులు అందజేసేందుకు కృషి చేయాలన్నారు. సంఘం తరపున ప్రతి ఒక్కరికి సభ్యత్వాన్ని అందించాలన్నారు. బండ్లగూడ కార్పొరేషన్‌లో ఉన్న కుర్మ సంఘస్తులు అందరూ సంఘటితంగా ఐక్యతతో ముందుకెళ్లాలన్నారు. రానున్న రోజుల్లో సంఘం చేస్తున్న కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. త్వరలో బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో కురుమ సంఘం తరపున పెద్ద ఎత్తున సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నరేష్ కుమార్, మల్లేష్ విజయ్ కుమార్, రమేష్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, సంయుక్త కార్యదర్శి సత్యనారాయణ, ఆర్గనైజర్ విట్టలయ్య, కార్యదర్శి సురేందర్ బాబురావు, సత్యనారాయణ, శ్రీశైలం బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.



మరోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా జైపాల్ యాదవ్





నవతెలంగాణ-తలకొండపల్లి

కల్వకుర్తి నియోజకవవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ జైపాల్ యాదవ్‌కు కేటాయించిన సందర్భంగా టపాకాయలు మండల కేంద్రంలో, వెల్జాల్ గ్రామంలో కార్యకర్తలు సంబురాలు జరుపుకున్నారు. కల్వకుర్తి గడ్డ బీఆర్ఎస్ అడ్డా అని , జైపాల్ యాదవ్ కు తిరుగు లేదని రాబోయే ఎన్నికల్లో లక్షకు పైచిలుకు మెజార్టీతో గెలుస్తాడని అన్నారు. అభివృద్ధి చేస్తున్న నాయకుడికి టికెట్ కేటాయించిన సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ మొదటి విడత అసెంబ్లీ అభ్యర్థుల జాబితాలో కల్వకుర్తి నియోజకవర్గం అభ్యర్థిగా, ప్రస్తుత ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు మొగ్గం చూపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. 1954 ఆగస్టులో జన్మించిన జైపాల్ యాదవ్ 1981 నుండి 1995 వరకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఉన్నప్పుడు తలకొండపల్లి మండలం చెల్లంపల్లి గ్రామానికి సర్పంచ్‌గా పనిచేశారు.1995లో తెలుగుదేశం నుండి తలకొండపల్లి జడ్పీటీసీగా ఎన్నికయ్యారు. అనంతరం 1997 నుండి 1999 వరకు బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా పనిచేశారు. 1999 అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం నుండి కల్వకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఎన్నికై అసెంబ్లీలో అడుగు పెట్టారు. అనంతపురం 2006లో వంగూరు జడ్పీటీసీ గా పనిచేశారు. 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ నుంచి రెండవసారి అసెంబ్లీలో అడుగు పెట్టారు.2014లో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరారు. తెలంగాణ వచ్చిన తర్వాత జరిగిన మొట్టమొదటి అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి నుండి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అనంతరం 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ నుండి పోటీ చేసి విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ మూజీ బూర్ రహేమాన్, ఏఎంసి డైరెక్టర్ నూకం శేఖర్, పార్టీ జనరల్ సెక్రటరీ జగన్ రెడ్డి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు ఎండి సజ్జు పాషా, పార్టీ సీనియర్ నాయకులు ఇటమోని కృష్ణయ్య, ఇటమోని సత్తయ్య, మొగుళ్ల నర్సింహా, రాములు, దస్తగిరి, తుమ్మ నర్సింహా, బ్యాగరి నర్సింహా మండల బీఆర్ఎస్ యూత్ ప్రసిడెంట్ మల్లేష్ యాదవ్, వైస్ ప్రసిడెంట్ నాయిని లక్ష్మి కాంత్ గౌడ్, యువనాయకులు మధు యాదవ్,జానీ నాయక్, సత్యం, పాండు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు

- కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ టికెట్ కేటాయించడంతో సంబురాలు జరుపుకున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-తలకొండపల్లి

ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు సీఎం కేసీఆర్ టికెట్ కేటాయించిన సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమన్వయ కమిటీ సమావేశం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సీయల్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు టికెట్ కేటాయించిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. రాబోయే ఎన్నికలలో గెలుపు కోసం కార్యకర్తలు సమన్వయంగా ఉంటూ గెలుపే లక్ష్యంగా పని చేయాలని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుమ్మరి



శంకర్, సీనియర్ నాయకులు దశరథ్ నాయక్, కుమార్ గౌడ్,గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గ్రామ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు కటికల యాదయ్య, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవాలయ చైర్మన్ శ్రీశైలం యాదవ్, జంగయ్య , ముక్తాల రాఘవేందర్ గౌడ్, వార్డు సభ్యులు మీసాల ఆంజనేయులు, యువ నాయకులు కాకి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.





గౌలిదొడ్డిని అభివృద్ధిలో ఆదర్శంగా చేస్తాం

- రూ.3.30 కోట్లతో పనులకు శ్రీకారం
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

నవతెలంగాణ-గండిపేట్

నార్సింగ్ మున్సిపాలిటీలోని పట్టనాగులపల్లి గౌలిదొడ్డి గ్రామాలను అభివృద్ధిలో ఆదర్శంగా చేస్తామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. సోమవారం గండిపేట్ మండలం నార్సింగి మున్సిపాలిటీలోని గౌలిదొడ్డి రెండో వార్డులో చైర్ పర్సన్ రేఖ యాదగిరితో కలిసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో నార్సింగి మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని తెలిపారు. కొన్ని రోజుల నుంచి గౌలిదొడ్డికి కోట్ల రూపాయలను విడుదల చేశామన్నారు. ప్రతిపక్షాలు రాజకీయ కోసం ఎన్ని విమర్శలు చేసినా అభివృద్ధితో ముందుకు వెళ్తామన్నారు. అభివృద్ధి పనులు చేపడుతూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. రహదారుల విస్తరణ అంతర్గత రోడ్లు, ఇంటింటికి నల్లా నీళ్లు, చెరువుల సుందరీకరణ, నాలాల నిర్మాణం వంటి అభివృద్ధి పనులను దశలవారీగా వేగవంతం చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సురేందర్ రెడ్డి చైర్ పర్సన్ రేఖ యాదగిరి,




వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, మండల అధ్యక్షులు రామేశ్వరం నరసింహ, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, కౌన్సిలర్లు, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, హరి శంకర్, వైస్ చైర్మన్లు విష్ణువర్ధన్ రెడ్డి, మేకల ప్రవీణ్ యాదవ్, మల్లేష్ యాదవ్, అధికార పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీడబ్ల్యూసీ లో స్థానం కల్పిచడం అభినందనీయం

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు జవాహర్ లాల్ నాయక్

నవతెలంగాణ-ఆమనగల్



జాతీయ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సీడబ్ల్యూసీలో డాక్టర్ చల్లా వంశీచంద్ రెడ్డికి స్థానం కల్పిచడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జవాహర్ లాల్ నాయక్ అన్నారు. సోమవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. తన విద్యాభ్యాసం సమయంలోనే 2002 నుంచి ఎన్ఎస్ యూఐ నాయకుడిగా ప్రారంభమైన ఆయన ప్రస్థానం ఇంతింతై అన్నట్టుగా రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తూనే 2014 ఎన్నికల్లో ఆయన కల్వకుర్తి శాసన సభ్యులుగా ఎన్నికైనట్లు ఆయన గుర్తుచేశారు. అనంతరం 2018 నుంచి ఏఐసీసీ కార్యదర్శిగా, మహారాష్ట్ర పార్టీ ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టి యువ నాయకుడిగా కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తున్న వంశీచంద్ రెడ్డిని జాతీయ పార్టీ తగిన గుర్తింపు ఇచ్చినందుకు పార్టీ అధిష్టానానికి జవాహర్ లాల్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు

సైనిక డిగ్రీ మహిళా కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్

- గురుకులాల రాష్ట్ర కార్యదర్శి నవీన్ నికోలస్

నవతెలంగాణ-గండిపేట్

సాంఘిక సంక్షేమ రాష్ట్ర గురుకుల సైనిక డిగ్రీ మహిళా కళాశాలలో అడ్మిషన్స్ నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర గురుకులాల సాంఘిక సంక్షేమ విద్యాలయ సంస్థ కార్యదర్శి నవీన్ నికోలస్ ఐపీఎస్ అన్నారు. సోమవారం వారు ఓ ప్రకటన విడుదల చేస్తూ... సైనిక మహిళా డిగ్రీ కళాశాల బీబీనగర్‌లో 30 ఎస్సీ కేటగిరికి చెందిన స్వీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఈ నెల 23 నుండి 26 వరకు డిగ్రీలో స్పాట్ అడ్మిషన్స్ ఉంటాయన్నారు. తమ కళాశాలలో బి ఏ (హిస్టరీ ఎకనామిక్స్ పొలిటికల్ సైన్స్) , బీకాం (కంప్యూటర్ సైన్స్) , స్టాటిస్టిక్స్ మ్యాక్స్ ఫిజిక్స్, కెమిస్ట్రీ బాటని, మైక్రో బయాలజీ, జువాలజీ కోర్సులకు అవకాశం ఉందన్నారు. వీటితోపాటు ఐదేళ్లపాటు ఎంఏ ఎకనామిక్స్ కోర్సులు 18 ఎస్సీ కేటగిరీలో ఖాళీలు ఉన్నట్టు తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన ఎస్సీ మహిళా అభ్యర్థులు 152 సెంటీమీటర్లు తగ్గకుండా, ఎత్తు కలిగి ఉండాలన్నారు. కంటి చూపు దోషం లేకుండా, 100 200 మీటర్ల పరిగెత్త కలిగి ఉండాలి. మెడికల్ ఫిట్నెస్ కమ్యూనికేషన్ స్కిల్స్ ఇతర టెస్టులు తప్పనిసరిగా ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాల వారు లక్ష యాభై వేలు, పట్టణ ప్రాంతాల వారు రెండు లక్షల ఆదాయం కలిగి ఉండాలన్నారు. ప్రవేశ ప్రక్రియకు హాజరయ్యే మహిళ అభ్యర్థులు టెన్త్ ఇంటర్ సర్టిఫికెట్లతోపాటు ఆదాయ , కుల ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు తీసుకొని ఉదయం నుండి స్పాట్ అడ్మిషన్స్ జరుగుతున్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు చెందిన ఎస్సీ మహిళా అభ్యర్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

కేశంపేటలో బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

నవతెలంగాణ-కేశంపేట

షాద్‌నగర్ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్‌కు మూడవసారి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడం పట్ల సోమవారం కేశంపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణుల జరుపుకున్న సంబురాలు అంబరాన్నంటాయి. అధిష్టానం అంజయ్య యాదవ్‌కు మరోసారి అవకాశం ఇవ్వడం పట్ల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. బానసంచాలు పేల్చి, స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ ముచ్చటగా మూడవసారి అంజన్న ఎమ్మెల్యేగా విజయ ం సాధించడం, మంత్రిమండలిలో చోటును దక్కించుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ పాము అంజిరెడ్డి, మాజీ ఎంపీపీ సజ్జల విశ్వనాథం, వెంకటేష్ ముదిరాజ్, జావిద్, ప్రభాకర్ రెడ్డి, రంగారెడ్డి, యాదగిరి, వెంకటేష్, మురళీమోహన్, లక్ష్మయ్య దశరథం, జంగయ్య, వెంకటయ్య, రంగయ్య, అద్మోజీ, రాములులతోపాటు తదితరులు పాల్గొన్నారు.



నేడు చుక్కాపూర్‌లో మెగా హెల్త్ క్యాంపు ప్రారంభం

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నేడు(మంగళవారం) ఉదయం 8 గంటలకు కీర్తిశేషులు ఏమి రెడ్డి భారతమ్మ, మాధవరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు ఏమి రెడ్డి పాండురంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపును ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ క్యాంపులో బీపీ, షుగర్, రక్త పరీక్షలు, కంటి సమస్యలు, బొక్కలకు సంబంధించిన చికిత్స అందించనున్నట్టు తెలిపారు. ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేయనున్నట్టు తెలిపారు. కావున ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



తలకొండపల్లి ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో సంబురాలు

నవతెలంగాణ-తలకొండపల్లి

జాతీయ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సిడబ్ల్యుసిలో ప్రత్యేక ఆహ్వానితులుగా ఏఐసీసీ కార్యదర్శి కల్వకుర్తి మాజీ శాసనసభ్యుడు చల్లా వంశీచంద్ రెడ్డి నూతనంగా ఎన్నికైన సందర్భంగా తలకొండపల్లి ఎన్ఎస్‌యుఐ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు పొంది ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకున్నారు. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి రవీందర్ యాదవ్, సేవాదళ్ మండల అధ్యక్షులు దశరథం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డిగ్రీ కృష్ణ, అసెంబ్లీ సోషల్ మీడియా ఇన్‌చార్జి అజీమ్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు రమేష్, ఆమనగల్ మండల ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు ఫరీద్, ఆమనగల్ టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, వెంకట్, కార్తిక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రమేష్, అఖిల్, బాబా, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో విజయం

మ్యాచ్ పాయింట్ చైర్మన్ వేణు ముప్పాల

నవతెలంగాణ-గండిపేట్



విద్యార్థులు క్రీడా రంగాల్లో రాణిస్తూ మరిన్ని విజయాలను సాధించాలని మ్యాచ్ పాయింట్ అకాడమీ చైర్మన్ వేణు ముప్పాల అన్నారు. సోమవారం మణికొండ మున్సిపాలిటీలోని అల్కాపూర్ టౌన్‌షిప్ మ్యాచ్ పాయింట్ అకాడమీలో నాలుగు రోజులుగా జరుగుతున్న పువ్వాడ ప్రసాద్ మెమోరియల్ బ్యాట్‌మెంటన్ 2023 కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్యాడ్మింటన్ క్రీడా రంగాల్లో దాదాపు 300 మంది విద్యార్థులు పాల్గొని విజేతలుగా నిలిచారన్నారు. బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో విద్యార్థులు మంచి ప్రావీణ్యతను సాధించాలన్నారు. ఉత్కంఠ భరితంగా జరిగిన ఈ పోటీల్లో విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. విజేతలకు మెమొంటోళ్లు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ మహిళా నాయకురాలు సినిమా ప్రొడ్యూసర్ కీర్తి లతా గౌడ్, కౌన్సిలర్లు నవీన్, శ్రీకాంత్, నాయకులు రవికాంత్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మైనార్టీ కమిషన్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన శంకర్‌కు సన్మానం

నవతెలంగాణ-గండిపేట్



రాష్ట్ర మైనార్టీ కమిషన్ వైస్ చైర్మన్‌గా రెండోసారి ఎన్నికైన వైస్ చైర్మన్‌గా శంకర్‌ను ఘనంగా సన్మానించారు. సోమవారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ ద్వారక హోటల్‌లో కోఆప్షన్ సభ్యులు మలాకిరత్నం ఆధ్వర్యంలో వారికి సన్మానిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేషన్‌లోని అన్ని సంఘాల మత పెద్దలు వారిని సన్మానిస్తూ అభినందించారు. క్రైస్తవుల సమస్యల పైన రాబోయే రోజుల్లో చర్చిస్తామన్నారు. కార్యక్రమంలో మేయర్ మహేందర్ గౌడ్, కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు సురేష్ గౌడ్, రాక్ చర్చి బిసప్ రేచల్, నాయకులు నాగరాజు, జాగృతి కన్వీనర్ శ్రావణ్, సంఘస్తులు రెవరెండ్ విల్సన్ కుమార్, డాక్టర్ జాషువా తదితరులు పాల్గొన్నారు.





జైపాల్ యాదవ్ అభిమానుల సంబురాలు

- టపాకులు కాల్చి మిఠాయిలు పంచుకున్న బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-ఆమనగల్

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల పేర్లు కాయమైన సందర్భంగా సోమవారం ఆమనగల్ కడ్తాల్ మండల కేంద్రాల్లో కల్వకుర్తి శాసన సభ్యులు గుర్క జైపాల్ యాదవ్ అభిమానులు, బీఆర్ఎస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున టపాకులు కాల్చి ఒకరికి ఒకరు మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు టికెట్ కేటాయించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో జైపాల్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రికి కానుకగా పంపుతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అనురాధ పత్య నాయక్, మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షులు నేనావత్ పత్య నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్లు చుక్క నిరంజన్ గౌడ్, వడ్డే వెంకటేష్, ఎంపీటీసీ సభ్యులు దోనాదుల కుమార్, సరిత పంతు నాయక్, సర్పంచులు పబ్బతి శ్రీనివాస్, సోనా శ్రీను నాయక్, కౌన్సిలర్లు కమటం రాధమ్మ వెంకటయ్య, సోనా జైరామ్ నాయక్, నాయకులు పూసల సత్యం, వస్పుల సాయిలు, ఉప్పు రాములు, కొమ్ము ప్రసాద్, శివకుమార్, జంతుక అల్లాజీ, రమేష్ నాయక్ పాల్గొన్నారు. కడ్తాల్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ గ్రామీణాభివృద్ధి శాఖ స్టాండింగ్ కమిటీ సభ్యులు, కడ్తాల్ మండల జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్, డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్ కడ్తాల్ మండలాల పీఏసీఎస్ చైర్మెన్ గంప వెంకటేష్ గుప్తా, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు జోగు వీరయ్య, ఎంపీటీసీ సభ్యులు లచ్చిరామ్ నాయక్, ప్రియా రమేష్ నాయక్, డైరెక్టర్లు లాయఖ్ అలి, సేవ్యా నాయక్, ఉపసర్పంచ్ శారదా పాండు నాయక్, ఇర్షాద్, శ్రీను, బీక్య నాయక్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకాష్‌గౌడ్‌కు టికెట్ రావడంతో సంబురాలు





నవతెలంగాణ-గండిపేట్

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు మరోసారి టికెట్ రావడంతో అధికార పార్టీ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. సోమవారం సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే టికెట్ అభ్యర్థుల తొలి జాబితా విడుదలలో ప్రకాష్ గౌడ్ పేరు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. బండ్లగూడ, నార్సింగి మణికొండ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ శ్రేణులు బాణసంచా కాలుస్తూ సీట్లు పంచుకున్నారు. బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆర మైసమ్మ టెంపుల్ వద్ద అధ్యక్షులు గోకరి సురేష్ గౌడ్, మహేందర్ గౌడ్ సమక్షంలో సంబురాలు జరుపుకున్నారు. నార్సింగిలో గండిపేట్ మండల అధ్యక్షులు రామేశ్వరం నరసింహ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మేయర్ మహేందర్ గౌడ్ నాయకులు మాజీ ఎంపీపీ తలారి మల్లేష్ మండలాధ్యక్షుడు రామేశ్వరం నరసింహ, గోకర్ సురేష్ గౌడ్, వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు పత్తి శ్రీకాంత్ రావు, శివ రెడ్డి, పత్తి ప్రవీణ్ కుమార్, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, డైరెక్టర్లు నాయకులు, కోఆప్షన్ సభ్యులు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అంజన్నకే మరో అవకాశం





- అంజయ్య యాదవ్ టికెట్ కేటాయింపు పై కొత్తూరులో సంబురాలు
- హర్షం వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-కొత్తూరు

షాద్‌నగర్ శాసనసభ అభ్యర్థిగా మరో మారు అంజయ్య యాదవ్‌కు సీఎం కేసీఆర్ మరోసారి అవకాశం కల్పించారు. ఈ మేరకు తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మొదటి విడత అభ్యర్థుల జాబితాను వెల్లడించారు. ఈ జాబితాలో షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పేరు రావడంతో ఆయన అభిమానులు పార్టీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంజయ్య యాదవ్ కు మరో మారు అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కు కొత్తూరు జడ్పీటీసీ సభ్యురాలు కృతజ్ఞతలు తెలియజేశారు. అంజన్నను ముచ్చటగా మూడోసారి గెలిపించుకుని షాద్‌నగర్ నియోజకవర్గాన్ని ప్రగతి బాటలో పరుగులు తీయించేలా భాగస్వాములు కావాలని జడ్పిటిసి ఈ సందర్భంగా కార్యకర్తలకు సూచించారు. షాద్‌నగర్ నియోజకవర్గం కారు స్టీరింగ్ ను ముఖ్యమంత్రి కేసీఆర్ మరోమారు ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు అప్పజెప్పారు. తెలంగాణ భవన్ లో ముఖ్యమంత్రి కేసీఆర్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ జాబితాలో అంజయ్య యాదవ్‌కు చోటు లభించడంతో అభిమానుల్లో ఆనందం ఉరకలెత్తింది. కొత్తూరు పురపాలక కేంద్రంలో పాత జాతీయ రహదారిపై బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు టపాసులు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. డప్పుల దరువుల మధ్య చిందుల వేశారు. అంతకుముందు అంబేద్కర్, పూలే విగ్రహానికి ర్యాలీగా తరలి వెళ్లి నివాళులర్పించారు.

ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ నిరంతర శ్రమ.. ప్రజా సంక్షేమంపై ఆయన చూపిన చొరవే నేడు మొదటి జాబితాలో పేరు దక్కటానికి కారణమని మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్ అన్నారు. నిరంతర శ్రామికుడికి ముఖ్యమంత్రి కేసీఆర్ షాద్‌నగర్ కారు స్టీరింగ్ అప్పగించడంపై ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కొత్తూరు మున్సిపల్ పట్టణ పార్టీ అధ్యక్షురాలు కోస్గి భగవద్గీత శ్రీనివాస్, మండల అధ్యక్షుడు మెండే కృష్ణ యాదవ్, మాజీ అధ్యక్షుడు యాదగిరి, మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్, ఎంపీటీసీలు రాజేందర్ గౌడ్, రవీందర్ రెడ్డి, సర్పంచులు కాట్న రాజు, రవి నాయక్, ఏనుగు జనార్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు కడల శ్రీశైలం, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, నాయకులు చిర్రా మధుసూదన్ రావు, మాధవరెడ్డి, బ్యాగరి యాదయ్య, రమేష్ నాయక్, మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి, బిఆర్ఎస్ మండల కార్యదర్శి బి రాజు, రాములు గౌడ్, రైతు సమితి సమన్వయకర్త కల్లేం నరసింహారెడ్డి, దన్నాడ జంగయ్య యాదవ్ జోగు బాలరాజు, శ్రవణ్ కుమార్ యాదవ్, సిటీ కేబుల్ వెంకటేష్, కరోళ్ల లక్ష్మయ్య, వివిధ గ్రామాల కార్యకర్తలు, నేతలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్తా కృషి చేయాలి

- తాండూరి అభివృద్ధి అంటేనే ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి
- మండలాధ్యక్షుడు కోహిర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంబురాలు



నవతెలంగాణ-పెద్దేముల్

తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి గెలుపు లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్తా కృషి చేయాలని బీఆర్ ఎస్ మండలాధ్యక్షులు కోహిర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండలాధ్యక్షులు కోహిర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ తొలి జాబితాలో తాండూర్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పేరు ప్రకటించడంతో పార్టీ నాయకులు టపాకాయలు పేల్చి, సీట్లు పంచి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తాండూర్ ప్రాంతంలో మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. తాండూర్ అభివృద్ధి అంటేనే రోహిత్ రెడ్డి ప్రజలకు గుర్తుకొస్తున్నారని అన్నారు. మాజీ మంత్రి ఎమ్మెల్సీ ముందు సీఎం కేసీఆర్ తాండూర్ ఎమ్మెల్యే టికెట్టును ప్రకటించడం సంతోషమన్నారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని గెలిపిస్తుందని వెల్లడించారు. కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, మదనంతపూర్ సర్పంచ్ గోవర్ధన్, గోపాల్ పూర్ సర్పంచ్ రాములు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సిహెచ్ రంగయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు డివై ప్రసాద్, ప్రధాన కార్యదర్శి మామిళ్ల వెంకట్, ఉపాధ్యక్షులు శేఖర్, మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి (బంగ్లా రఘు), మన్ సాన్ పల్లిమాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, సీనియర్ నేతలు మట్ట శ్రీనివాసస, రాములు, శేఖర్ రెడ్డి, తింసాన్ పల్లి మాధవరెడ్డి, సంగమేశ్వర్, చిన్నారెడ్డి, డీలర్ అంజయ్య, శ్రీనివాస్ గౌడ్, నరసింహులు గౌడ్ ,రమేష్ గౌడ్, మహేందర్ గౌడ్, సిహెచ్ శ్రీనివాస్, సత్తిరెడ్డి, విష్ణు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలి



- దోమ తహసీల్దార్ పురుషోత్తం

నవతెలంగాణ-దోమ

పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని తహసీల్దార్ పురుషోత్తం పేర్కొన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయా పార్టీ నాయకులకు ఓటరు జాబితాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ నెల చివరి నాటికి 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్ నమోదు చేసుకోవాలన్నారు. ఓటర్ జాబితాలో తప్పుల సరళిని తప్పకుండా గుర్తించాలన్నారు. కార్యక్రమంలో ఉపతహసీల్దార్ విజయేందర్, ఆర్ఐ లింగం ఆయా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అందరివాడు ఆనంద్ అందుకే మళ్ళీ ఎమ్మెల్యేగా అవకాశం





- మర్పల్లి బీఆర్ఎస్ నాయకుల సంబురాలు
- ర్యాలీ, బాణాసంచతో సంబురాలు

నవతెలంగాణ-మర్పల్లి

సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో వికారాబాద్ నియోజకవర్గం నుండి డాక్టర్ మెతుకు ఆనంద్ పేరు ప్రకటించడంతో బీఆర్ఎస్ నాయకులు సోమవారం వికారాబాద్‌లో ఎమ్మెల్యే ఆనంద్‌ను కలిసి శుభాకాం క్షలు తెలిపి మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించి పెద్ద ఎత్తున బాణా సంచ పేల్చి స్వీట్లు పంచుకున్నారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు శ్రీనివాస్, జడ్పీటీసీ మధుకర్, వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాచన్న, ఉపాధ్యక్షుడు అశోక్, డైరెక్టర్ యాదయ్య, మధుకర్, పలువురు నాయకులు ఎమ్మెల్యే ఆనంద్‌కు శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలో ఎమ్మెల్యే ఆనంద్ కు మద్దతుగా నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించి బాణాచాంచా పేల్చి స్వీట్లు పంచిపెట్టారు. 'మీతో నేను' కార్యక్రమంతో ఎమ్మెల్యే ఆనంద్ గ్రామ గ్రామానా పర్యటించి అందరివాడుగా మన్ననలు పొందినందుకే ఆయన సేవలను గుర్తించిన సీఎం కేసీఆర్ మళ్లీ రెండోసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వడంతో అందరూ ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మర్పల్లి పట్టణాధ్యక్షుడు గఫార్, వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, ఎంపీటీసీ సంగీత వసంత్ కుమార్, కోఆప్షన్ సభ్యుడు సోహెల్ షరీఫ్, ఉప సర్పంచ్ రాజు, మార్కెట్ డైరెక్టర్ గౌస్, నాయకులు రాచన్న, ఖాజా, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థిగా మెతుకు ఆనంద్‌ను ప్రకటిచడం పట్ల హర్షం



- ఎమ్మెల్యేను శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు

నవతెలంగాణ-బంట్వారం

వికారాబాద్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌కు మరో సారి అధిష్టానం ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం కేసిఆర్ ప్రకటించడంతో సోమవారం బంట్వారం మండల నాయకులు ఎమ్మెల్యే ను తన నివాసం అవరణలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు రాములు యాదవ్, రైతు బంధు మండలాధ్యక్షులు ఖాజా పాషా, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అల్లాపురం శ్రీనివాస్, మాజీ మండలాధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మండల నాయకులు అలంపల్లీ శ్రీనివాస్, సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తాండూరులో పైలెట్‌దే విజయం







- భారీ మెజార్టీ ఖాయం
- ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, అభిమానులు

నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి అధికారం బీఆర్ఎస్‌లో టిక్కెట్టు ను సీఎం కేసీఆర్ ప్రకటించడంతో తాండూరులో అభిమానుల నాయకుల సంబురాలు అంబరాన్ని అంటాయి. తాండూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యేకు తిరుగు లేదని రెండోసారి ఎమ్మెల్యేగా గెలుపు ఖాయమని బీఆర్ఎస్ నాయకులు అభిమానులు దీమా వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ అభ్యర్థుల తొలి జాబితాలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తాండూరు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించడంతో నాయకుల అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రాలు, గ్రామాలు నియోజకవర్గంలో బాణసంచా కలుస్తూ పార్టీ శ్రేణులు అభిమానులు సంబురాలు జరుపుకున్నారు.

పెద్దేముల్ వైన్ షాప్ లక్కీ విన్నర్ నటరాజ్

నవతెలంగాణ-పెద్దేముల్

వైన్ షాప్ లక్కీ డ్రాలో విన్నర్‌గా నటరాజ్ పెద్దేముల్ వైన్ షాప్‌ను కైవసం చేసుకున్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వైన్ షాప్ లక్కీ డ్రాలు నిర్వహించారు. పెద్దేముల్ వైన్స్ దుకాణం నెంబర్ 11ను కరీంనగర్ వాస్తవ్యులు తాండూర్ నివాసి చెరువు నటరాజ్ వైన్ లక్కీ డ్రాలో పెద్దేముల్ వైన్ దుకాణాన్ని కైవసం చేసుకున్నారు.

నాగుల చవితి వేడుకల్లో తహసీల్దార్




నవతెలంగాణ-తాండూరు రూరల్

నాగుల చవితిని పురస్కరించుకొని తాండూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం పక్కన ఉన్న పుట్టకు తహసీల్దార్ తారాసింగ్. డిప్యూటీ తహసీల్దార్ ధనుంజయ. తాండూరు నియోజకవర్గం బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు శకుంతల జడ్పీటీసీ మంజుల వెంకటేశం, ఆర్ఐ. రాజిరెడ్డి జూనియర్ అసిస్టెంట్ వేణు ఉన్నారు.

రైతులు భూ తగాదాలకు పాల్పడితే కఠినమైన చర్యలు

- సత్ప్రవర్తన లోపించిన వారిపై రూ.ఒక లక్ష జరిమాన
- దోమ తహసీల్దార్ పురుషోత్తం



నవతెలంగాణ-దోమ

గ్రామాలలోని రైతులు భూ తగాదాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ పురుశోత్తం హెచ్చరించారు. సోమవారం మండల పరిధిలోని మోత్కుర్‌లో భూ తగాదాలతో గొడవలకు పాల్పడిన వ్యక్తులను పోలిసులు బైం డోవర్ చేసి తహసీల్దార్ ముందు ప్రవేశపెట్టారు. ఈ నెల 18వ తేదిన మండల పరిధిలోని మోత్కుర్ గ్రామంలో సర్వే నంబర్ 519లో షేక్ మక్బుల్ అనే రైతుకు భూమి ఉంది. అయితే అదే గ్రామానికి చెందిన రంగంపల్లి చెన్నయ్య, శివానంద్, వెంకటయ్య, కృష్ణయ్య కబ్జాలకు పాల్పడి భూమి తమదంటూ ఇరువురు గొడవలకు పాల్పడ్డారు. ఇట్టి విషయంలో పోలీసులు వారిపై కేసు నమోదు చేసి తహసీల్దార్ ముందు ప్రవేశపెట్టారు. వారిలో సత్ప్రవర్తన లోపించి దాడికి దిగిన నేపథ్యంలో తహసీల్దార్ పురుశోత్తం రూ. లక్ష జరిమాన విధించారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ భూ వివాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న తమ ద్వారా పరిష్కారమైతే రైతులు చేసుకోవాలి తప్పితే, దాడులకు పాల్పడకూడదన్నారు. తమ పరిధిలో లేని వాటిపై కోర్టు ద్వారా పరిష్కరిం చుకునేందుకు రైతులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో భూతగాదాలతో దాడులు చేసుకుంటే తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు



నవతెలంగాణ-కుల్కచర్ల

నాగుల పంచమి సందర్భంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. నాగుల చవితి సందర్భంగా ఒక్కపొద్దులు ఉన్న మహిళలు సోమవారం నాగుల పంచమి సందర్భంగా ఉపవాస దీక్షలు విరమించారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-తాండూర్ రూరల్

మండలం మల్కాపూర్ గ్రామంలో మిర్యానం నర్సింహులు అలియాస్ (ఉల్లినర్సింహులు) మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తాండూర్ మండల బీసీసెల్ అధ్యక్షుడు ఆరేసీ గౌడ్ మృతుడి కుటుంబానికి అంత్యక్రియలకు తనవంతు సాయంగా రూ 4.వేల ఆర్థిక సాయం అందిచారు. కార్యక్రమంలో తాండూర్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ హాసేన్ పటేల్ వెంకట్‌రెడ్డి, యాదగిరి చారి, బలిజ శేఖర్, భీమయ్య సైద్ధప గ్రామస్తులు పాల్గొన్నారు.

పట్నం నరేందర్ రెడ్డికి టికెట్ కేటాయించడం పట్ల సంబురాలు



నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా మరోసారి కొడంగల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ పట్నం నరేందర్ రెడ్డికి కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కొడంగల్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణులు బాణసంచా కాల్చారు. ఆనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ..ఎమ్మెల్యేకు టికెట్ ప్రకటించినందుకు సీఎం కేసీఆర్‌కు ధన్యావాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్ బాబు, బీఆర్ఎస్ బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు రవీంద్ర చారి, నవాజ్, రాజు నాయక్, సర్పంచ్ గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

వర్షం కోసం ప్రత్యేక పూజలు



- **సర్పంచ్ పాండురంగయ్య**

నవతెలంగాణ-చౌడాపూర్

మండల పరిధిలోని మరికల్ గ్రామంలో సోమవారం సర్పంచ్ పాండురంగయ్య వర్షం కోసం సోమవారం శివాలయంలో పూజలు నిర్వహించారు. గ్రామంలో గతంలో కురిసిన వర్షాలకు రైతులు జొన్న, మొక్కజొన్న, కంది, పత్తి, తదితర పంటలు సాగు చేశారు. పంటలు సాగు చేసినప్పటి నుంచి సరైన వర్షం కురవకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. వరుణ దేవుడు కరుణించి సకాలంలో వర్షాలు కురిపించాలని గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని శ్రావణమాసం మొదటి సోమవారం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మన పాలన మనమే చేసుకుందాం

- **ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**





నవతెలంగాణ-ధారూరు

'మన పాలన మనమే చేసుకుందాం' అని ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. ఎమ్మెల్యే సమక్షంలో మండల పరిధిలోని మున్నూరు సోమారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ వార్డు మెంబర్ బైండ్ల శ్రీశైలం విద్యా కమిటీ చైర్మన్ శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంగమేశ్వర్, గోపాల్, అనంతయ్య, కిష్టయ్య, ఎల్లయ్య, వీరేశం, రమేష్, కాచారం నుండి వడ్ల శ్రీకాంత్, రాములు, అక్బర్, అల్లావుద్దిన్, మల్లేష్, శ్రీనివాస్, ధర్మాపూర్ నర్సిములు, గోవర్ధన్, శ్రీనివాస్, కొండారెడ్డి, అమరేందర్ రెడ్డి, యాదయ్య వారి అనుచరులు కాంగ్రెస్, బీజేపీల నుండి 60 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. వికారాబాద్ నుండి గతంలో స్థానికేతరులకు అవకాశమిచ్చి నష్టపోయామని, ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే అభివృద్ధిని చేసుకోలేకపోయామన్నారు. కాబట్టి 'మన ప్రాంతంలో మనమే పాలన చేసుకుందాం' అని అన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విష్ణు అన్న యువసేన ఆధ్వర్యంలో సంబురాలు



నవతెలంగాణ-పెద్దేముల్

తాండూర్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి పార్టీ టికెట్ కేటాయించడంతో సోమవారం మండల కేంద్రంలో విష్ణు అన్న యువసేన ఆధ్వర్యంలో యువ నేతలు సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలవడానికి ప్రతీ కార్యకర్త తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తాండూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ జితేందర్ రెడ్డి, గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులు సత్తార్ ఖాన్, మాజీ వార్డు సభ్యులు నర్సింలు. రాములు, పెద్దేముల్ విష్ణు అన్న యువసేన సిహెచ్ శేఖర్, కిరణ్, నరేష్, నల్ల వెంకట్ రెడ్డి, ప్రేమ్ కుమార్,నర్సింలు, జక్కుల రాము, పిట్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ గుడి శంకుస్థాపనలో మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-దోమ

మండల పవరిధిలోని గుండాల గ్రామంలో ఎల్లమ్మ, మైసమ్మతల్లి గుడి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరిగి మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు డాక్టర్ టీ.రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పటోళ్ల ప్రభాకర్ రెడ్డి, రాచపాల్ రెడ్డి, ఎంపీటీసీ దోమ బసప్ప, ఎం.కృష్ణప్ప, గుడి చైర్మన్ రామన్న మాదిగ, వైస్ చైర్మన్ ఆర్ బాలయ్య, మాజీ ఎంపీటీసీ దోమ వెంకట అంజమ్మ, చెన్నయ్య అంజలి, దోమ దస్తయ్య, కాశయ్య, రమేష్ బాబు, కర్ర చిన్నయ్య గ్రామస్తులు తదితరులున్నారు.

బొడ్రాయి ప్రతిష్టలో పాల్గొన్న టీఆర్ఆర్





నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని లింగన్‌పల్లి ఆవాస గ్రామమైన ఎల్లారెడ్డిపల్లిలో మా లి.రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్టపన, వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టన, ధ్వజస్తంభం పూజా కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పరిగి మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు డాక్టర్ టీ.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బల్ల రాణి వెంకట్, జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు రాములు నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రత్నం, మాజీ ఎంపీటీసీ పి.గోవర్ధన్ మైలారం, గ్రామపెద్దలు బల్ల బుచ్చయ్య, హరిజన రామయ్య, హరి జన భీమయ్య, పోలీస్ బుచ్చిరెడ్డి, మాల రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థిగా కొప్పుల మహేష్ రెడ్డిని ప్రకటించడం హర్షణీయం

- **మండలాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి**



నవతెలంగాణ-చౌడాపూర్

పరిగి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా కొప్పుల మహేష్ రెడ్డిని మరోసారి ప్రకటించడం పట్ల చౌడాపూర్ మండలాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి హర్షనీయం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజ లకు చేరవేయడంలో ప్రజలకు అందుబాటులో ఉండి అండగా నిలిచారన్నారు. అనునిత్యం ప్రజా సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించి గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయడంతో ప్రజలు మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.



మండల కేంద్రంలో సోమవారం మహిళలు శ్రావణమాసం మొదటి సోమవారం, వరలక్ష్మీ వ్రతం సందర్భంగా హనుమాన్ దేవాలయం సమీపంలో ఉన్న విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. సంవత్సరం పాటు చల్లగా చూడాలని అమ్మవార్లను వేడుకున్నారు. కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దోమ

ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి అభినందనలు తెలిపిన చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి



నవతెలంగాణ-పెద్దేముల్

తాండూర్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి పార్టీ ఎమ్మెల్యే టికెట్ కేటాయించడం సంతోషదగ్గ విషయమని సొసైటీ చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. సోమవారం బీఆర్ఎస్ ప్రగతి భవనంలో సీంఎ కేసీఆర్ తొలి విడత జాబితాలో తాండూర్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి టికెట్ ప్రకటించడంతో పెద్దేముల్ సొసైటీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కొమ్ము గోపాల్ రెడ్డి, తాండూర్ నేతలు నర్సింలు, శ్రీనివాస్ చారి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని కలిసి అభినందనలు తెలిపారు.





కల్వకుర్తి బరిలో జైపాల్ యాదవ్

నవతెలంగాణ-ఆమనగల్

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కల్వకుర్తి అసెంబ్లీ బరిలో బీఆర్ఎస్ అభ్యర్థిగా మరోసారి గుర్క జైపాల్ యాదవ్ బరిలో దిగనున్నారు. రెండు సార్లు టీడీపీ అభ్యర్థిగా, ఒకసారి టీఆర్ఎస్ అభ్యర్థిగా గెలుపొంది మరల 2023-24 ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో దిగనున్నారు. పూర్వపు తలకొండపల్లి మండలం చెల్లంపల్లి గ్రామానికి చెందిన గుర్క మంగమ్మ బలరాం యాదవ్ కుమారుడు జైపాల్ యాదవ్ చిన్న నాటి నుంచే ఎన్నో ఆటు పోట్లను ఎదుర్కొని 1981 నుంచి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. రెండు చెల్లంపల్లి సర్పంచ్‌గా ఎన్నికైన జైపాల్ యాదవ్ అనంతరం టీడీపీ నుంచి తలకొండపల్లి మండలం జడ్పీటీసీగా ఎన్నికయ్యారు. 1999 అసెంబ్లీ ఎన్నికల్లో మొదటి సారి టీడీపీ తరపున కల్వకుర్తి శాసన సభ్యులుగా ఎన్నికయ్యారు. అనంతరం వంగూరు జడ్పీటీసీగా ఎన్నికైన జైపాల్ యాదవ్ 2009లో రెండవ టీడీపీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2014 సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం జరిగిన 2018 సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున విజయం సాధించి నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి కల్వకుర్తి నియోజకవర్గంలో జైపాల్ యాదవ్ పోటీ చేయనున్నారు.

ప్రజా సంక్షేమ పాలనకు ప్రజలు అండగా నిలుస్తారు

- ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్



ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా సంక్షేమ పాలనకు ప్రజలు అండగా నిలుస్తారని కల్వకుర్తి శాసన సభ్యులు గుర్క జైపాల్ యాదవ్ అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థుల పేర్లు కాయమైన సందర్భంగా సోమవారం సాయంత్రం ఆయన స్థానిక నాయకులతో కలిసి ఆమనగల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జైపాల్ యాదవ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు హ్యాట్రిక్ విజయం అందిస్తారని అన్నారు. నాపై నమ్మకంతో సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో విజయం సాధించి ముఖ్యమంత్రికి కానుకగా అందజేస్తామని జైపాల్ యాదవ్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ అనురాధ పత్య నాయక్, సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్, నిట్ట నారాయణ, పత్య నాయక్, దోనాదుల కుమార్, సయ్యద్ ఖలీల్, కమటం రాధమ్మ వెంకటయ్య, జైరామ్ నాయక్, చుక్క నిరంజన్ గౌడ్, వడ్డే వెంకటేష్, జంతుక అల్లాజీ, విఠాయిపల్లి రమేష్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

- ఓకేజి ఇంటర్నేషనల్ స్కూల్ స్టాఫ్ అండ్ డ్రైవర్స్ యూనియన్ అసోసియేషన్ నాయకులు

నవతెలంగాణ-మియాపూర్

గచ్చిబౌలి ఓకేజ్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని ఆ సంఘం నాయకులు కొంగరి కృష్ణ, కుమార్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ విషయంపై రెండ్రోజుల క్రితం స్థానిక ఎంఈఓను కలిసి వినతి పత్రాన్ని అందజేసినట్టు తెలిపారు. ఎంఈఓకు వినతి పత్రం ఇచ్చిన అనంతరం కార్మికులపై యాజమాన్యం ఇంకా ఎక్కువగా వేధింపులు చేస్తుందని ఆరోపించారు. కనీస వేతనాలు అమలు చేయకపోగా బస్సు డ్రైవర్సు, క్లీనర్స్ ఇతర స్టాప్‌కు ఏ మాత్రం కనీస సౌకర్యాలు కల్పించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విభాగాలు కార్మికుల పట్ల స్కూల్ యాజమాన్యం వివరిస్తున్న తీరుపై స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



చీరల పంపిణీకి ఆధార్ నెంబర్లు ఇవ్వొద్దు

నవతెలంగాణ-కేశంపేట

మహిళలకు ఉచితంగా పంపిణీ చేసే చీరల కోసం ఆధార్ నెంబర్ల సేకరణ అవసరం లేదని కేశంపేట పోలీసులు తెలిపారు. సోమవారం కేశంపేట మండలం కాకునూరు గ్రామంలో పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు లబ్ధిదారుల నుండి ఆధార్ నెంబర్లను సేకరించారు. ఈ విషయాన్ని అంబేద్కర్ గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్, మహిళలు, యువకులు ఆధార్ నెంబర్ల సేకరణను నిరాకరించారు. ఈ నేపథ్యంలో కొందరు 100కు డయల్ చేయగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆధార్ నంబర్ల సేకరణపై మహిళలకు, చీరల పంపిణీ నిర్వాహకులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఆధార్ కార్డులతో సంబంధం లేకుండా చీరల పంపిణీ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, భీమయ్య బాల్ రాజ్, శేఖర్, కృష్ణ, బాలయ్య, మల్లేష్, మహిళలు, గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.



'క్యామ' పయనమెటూ..?

కొనసాగేనా.. పార్టీ మారేనా?

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి



ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ అభ్యర్థిత్వం వరిస్తుందని గంపడాశలు పెట్టుకున్న క్యామ మల్లేష్ భవితవ్యం ఎటువైపన్న ప్రచారం సాగుతోంది. ఇటీవల నియోజకవర్గంలో క్యామ విస్తృత పర్యటనలు చేస్తున్నారు. తన వర్గాన్ని ఏర్పరచుకున్నారు. కానీ చివరికి మంచిరెడ్డి కిషన్ రెడ్డివైపే మరోసారి కేసీఆర్ మొగ్గు చూపడంతో క్యామ మల్లేష్ ఆశలు అడియాశలయ్యాయి. ఇక ఆయన పార్టీలో కొనసాగుతాడా? పార్టీని వీడుతారా? అన్న ప్రచారం సాగుతోంది. పార్టీ మారుతాడన్న ప్రచారమే సాగుతోంది. ఈ సారి పోటీ చేయకుంటే రాజకీయంగా క్యామకు కష్టమనే ప్రచారమూ ఉంది. 2018 ఎన్నికల మల్‌రెడ్డి రంగారెడ్డిని ఓడించాలన్న కసితో బీఆర్ఎస్‌లో చేరారు. ఆ సందర్భంగా క్యామ మల్లేష్ స్థాయికి తగ్గ పదవిని ఇచ్చి గౌరవిస్తామని కేసీఆర్ బహిరంగ సభలోనే ప్రకటించారు. ఇప్పటి వరకు ఆయనకు ఆ పార్టీ నుంచి ఎలాంటి పదవి లభించలేదు. కేవలం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పనిలో ఉండాలని మాత్రమే అధిష్టానం నుంచి ఆదేశాలు ఉండడంతో ఆ మేరకు పనిలో నిమగ్నమయ్యారు. చివరకు ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకటనతో క్యామ పార్టీలో కొనసాగకపోవచ్చన్న సంకేతాలు వ్యక్తం మవుతున్నాయి. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్, టీడీపీ కూటమిలోభాగంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థిగా క్యామ మల్లేష్ ఆశలు పెట్టుకున్నప్పటికీ పొత్తులో భాగంగా టీడీపీకి కేటాయించారు. ఆ ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థిగా మల్‌రెడ్డి రంగారెడ్డి రెబల్ నిలిచారు. అనంతరం కాంగ్రెస్ బీఎస్పీ అభ్యర్థికి మద్దతు ఇచ్చినట్లుగా ప్రకటించింది. దాంతో క్యామ బీఆర్ఎస్‌లో చేరడంతో కిషన్ రెడ్డికి బలం పెరిగింది. మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపులో క్యామ చేరిక కీలకమనే చెప్పాలి. అయితే ఎన్నికల అనంతరం ఎమ్మెల్సీగానైనా, నామినేటెడ్ పోస్టయినా లభిస్తుందన్న ఆశలు ఉండేవి. కానీ గడిచిన ఐదు సంవత్సరాల్లో క్యామ మల్లేష్ కేవలం కార్యకర్తగానే ఉండిపోయారు. కాంగ్రెస్‌లో జిల్లా డీసీసీ అధ్యక్షునిగా చక్రం తిప్పిన క్యామ బీఆర్ఎస్‌లో కేవలం నియోజకవర్గానికే పరిమితమయ్యాడు. అది కూడా ఎమ్మెల్యే కింద పని చేస్తూ వచ్చారు. కనీసం 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా కేసీఆర్ అవకాశమిస్తారన్న ఆశలు నీరుగారాయి. ఈ తరుణంలో అధిష్టానం నుంచి ఏదైనా హామీ లభిస్తుందా? లేక ఉత్తిదేనా అన్నది ప్రశ్నార్థకం. కొందరు బీఆర్ఎస్ కౌన్సిలర్లు పార్టీ వీడుతున్నారన్న ప్రచారం లేకపోలేదు. క్యామ సన్నిత వర్గంతో పాటు ఆయన సామాజిక వర్గం సైతం బీఆర్ఎస్‌ను వీడేందుకు సిద్ధమవుతున్నట్లు ప్రచారం. చివరకు ఏం జరగనుందో వేచి చూడాల్సిందే

ఆటల పోటీలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

- జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్.
- రాధాకృష్ణ జయంతి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్
- విజేతలకు నగదు ప్రోత్సాహకం అందజేత

నవతెలంగాణ-ఆమనగల్

గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఆటల పోటీలు యువతీ యువకుల్లో స్నేహభావాన్ని పెంపొందిస్తాయని జిల్లా పరిషత్ గ్రామీణాభివృద్ధి శాఖ స్టాండింగ్ కమిటీ సభ్యులు, కడ్తాల్ మండల జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. తన కుమారుడు జర్పుల రాధాకృష్ణ 20వ జయంతిని పురస్కరించుకుని గత వారం కడ్తాల్ మండల కేంద్రంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం నిర్వహించిన బహుమతుల ప్రదానం కార్యక్రమంలో పోటీల్లో ప్రతిభ కనబర్చి మొదటి స్థానంలో నిలిచిన జీఎంటీ కింగ్స్ టీంకు రూ.12 వేలు, రెండవ స్థానంలో నిలిచిన జీఎంటీ జూనియర్స్ టీంకు రూ.6 వేలు నగదుతో పాటు మెమెంటోలు అందజేశారు. అనంతరం జడ్పీటీసీ దశరథ్ నాయక్ మాట్లాడుతూ ఆటల పోటీలలో గెలుపు ఓటములు సహజమని, నేటి ఓటమి రేపటి గెలుపును పునాదిగా చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్ కడ్తాల్ మండలాల పీఏసీఎస్ చైర్మెన్ గంప వెంకటేష్ గుప్తా, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు జోగు వీరయ్య, వైస్ ఎంపీపీ ఆనంద్, ఎంపీటీసీ ప్రియా రమేష్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ సేవ్యా నాయక్, నాయకులు పాండు, రూప్ సింగ్, రాజు, గణేష్, ఇర్షాద్, వెంకటయ్య, సక్రు, బీక్య నాయక్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సాయం

రాంబ్రదర్స్ ఫౌండేషన్ ఫౌండర్ దేవరాం నాయక్



నవతెలంగాణ-మంచాల

మండల పరిధిలోని ఎల్లమ్మతండా గ్రామంలో సపావట్ మగ్రు కూతురు వివాహానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేసినట్టు రాంబ్రదర్స్ ఫౌండేషన్ ఫౌండర్, నవ సమాజ్ నిర్మాణ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సపావట్ దేవరాం నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాంబ్రదర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రతి పేదింటి ఆడబిడ్డ పెండ్లికి తమవంతుగా ఆర్థిక సహాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు ఎస్.సామ్య నాయక్, సురేష్ నాయక్, ఆర్.రాంచంద్ నాయక్, వినోద్ నాయక్ తదితరులు ఉన్నారు.

సీఎం కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



నవతెలంగాణ-రంగారెడ్డి

సీఎం కేసీఆర్ సోమవారం ఎమ్మెల్యేల టికెట్లు ప్రకటించిన విషయం విధితమే. తాండూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఫైలెట్ రోహిత్‌రెడ్డిని ప్రకటించారు. దీంతో ఆయన సీఎం కేసీఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డిలు కలిసి సీఎం కేసీఆర్‌ను కలిశారు.





అనవసరంగా రాజకీయాలు చేయొద్దు

- గ్రామానికి ఆర్టీసీ బస్సు వస్తుంది
- బీఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షులు కొలను విఘ్నేశ్వర్ రెడ్డి



డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు కొలను విఘ్నేశ్వర్ రెడ్డి , కార్యకర్తలు

నవతెలంగాణ-కందుకూరు

కందుకూరు మండలంలోని దెబ్బడగూడ గ్రామంలో సీసీ రోడ్డు వేసినందుకు ఐదురోజులు నుంచి ఆర్టీసీ బస్సు రావడం లేదు. ఈ విషయంపై గ్రామ సర్పంచ్ అనవసరంగా రాజకీయాలు చేస్తున్నారని బీఆర్ఎస్ యువజన విభాగం మండలాధ్యక్షులు కొలను విఘ్నేశ్వర్ రెడ్డి ఆరోపించారు. సోమవారం కందుకూరు మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఐదురోజుల క్రితం దెబ్బడగూడ గ్రామంలో కొత్తగా సీసీ రోడ్లు నిర్మించినట్టు తెలిపారు. ఈ రోడ్డు వేసిన కాంట్రాక్టర్ రోడ్డుకు అడ్డంగా రాళ్లు, కంప ఏర్పాటు చేయకపోవడంతో గమనించకుండా, కొత్తగా వచ్చిన ఆర్టీసీ బస్సు డ్రవర్ ఆ రోడ్డుపై నుంచే గ్రామంలోకి వచ్చిందన్నారు. కళ్లెం వినోద్‌రెడ్డి వాళ్ళ ఇంటి ముందుకు బస్సు రాగానే ఇక్కడ కొత్తగా రోడ్డు వేశామనీ, బస్సు రావడంతో సీసీ రోడ్డు ధ్వంసమైందని డ్రైవర్‌తో వాగ్వివాదానికి దిగారు. ఈ విషయంపై ఇరువురిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఈ క్రమంలోనే బస్సు రాకపోవడతో విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్టు చెప్పారు. మహేశ్వరం ఆర్టీసీ డిపో మేనేజర్ మోహన్‌రెడ్డికి ఫోన్ చేసి, ఆ ఇరువురిని పిలిపించి మాట్లాడి బస్సు పునరుద్ధరించాలని మంత్రి తెలియజేసినట్టు వెల్లడించారు. కొత్తగా నిర్మాణం చేసిన సీసీ రోడ్డుకు, అడ్డంగా ముండ్ల కంచె పెట్టకపోవడంతోనే ఈ ఘటన జరిగిందని తెలిపారు. రోడ్డు వేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని మహేశ్వరం డిపో మేనేజర్ మోహన్‌రెడ్డికి ఫిర్యాదు చేస్తామన్నారు.

గౌడ సంఘం అధ్యక్షుల ఎంపిక చెల్లదు

- పూర్తిస్థాయి కమిటీని ఈనెల 25 తేదీన ఏర్పాటు చేస్తాం
- గౌడ సంఘం మండల అధ్యక్షులు పీరాటి సిద్దేశ్వర గౌడ్
- అప్పటి వరకు ఎంపికైన కమిటీ పాలకవర్గమే కొనసాగుతుంది



నవతెలంగాణ-కందుకూర్

మండల గౌడ సంఘం నియామకం చెల్లదని, మళ్లీ 35 గ్రామాల గౌడ కులస్తులతో కలిపి ఈనెల 25వ తేదీన చందుపట్ల నరసింహారెడ్డి కల్యాణ మండపంలో నిర్వహించనున్నట్టు గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పీరాటి సిద్దేశ్వరగౌడ్ అన్నారు. గతంలో ఎంపిక చేసిన పాలకవర్గం ఆధ్వర్యంలోనే కమిటీ కొనసాగుతుందన్నారు. సోమవారం కందుకూరు మండల కేంద్రంలో ఆ సంఘం సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 35 గ్రామాల గౌడ కులస్తుల ఆర్థిక సాయంతో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ కందుకూరు మండల కేంద్రంలో నిర్వహించినట్టు తెలిపారు. కొద్దిమంది గొడవలతో కులస్తులను విడదీయడానికి ఉద్దేశపూర్వకంగానే, ఎవరికి తెలియకుండా మండల గౌడ సంఘం అధ్యక్షుడిని ఎంపిక చేశారనీ, దీనిని పూర్తిగా ఖండిస్తున్నామని తెలిపారు. ఆ ఎంపిక ఎట్టి పరిస్థితుల్లో చెల్లదని ఖరా ఖండిగా చెప్పారు. పూర్తిస్థాయి కమిటీని 25 తేదీన నియమించబోతున్నామనీ, గౌడ కులస్తులందరూ అన్ని గ్రామాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ఉపాధ్యక్షులు సరికొండ హరినాథ్‌గౌడ్, సరికొండ వెంకటేశ్వర్ గౌడ్, గిల్లికత్తుల దేవేందర్ గౌడ్, దామోదర్‌గౌడ్, పల్స వెంకటేశ్‌గౌడ్, గడ్డమీది శివశంకర్‌గౌడ్, ఇంద్రకంటి రాజేష్‌గౌడ్, బూడిద సాయికిరణ్ గౌడ్ పాల్గొన్నారు.

టాటా కంపెనీ ద్వారా నిరుపేదలకు వైద్య శిబిరం నిర్వహిస్తాం

- టాటా డైరెక్టర్ రంజిత్



నవతెలంగాణ-కందుకూరు

టాటా కంపెనీ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుపేదలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి ఆదుకుంటామని టాటా కంపెనీ డైరెక్టర్ రంజిత్ అన్నారు. కందుకూరు మండలం రాచులూరు గ్రామంలో వడ్డేపల్లి యాదిరెడ్డి కళ్యాణ మండపంలో టాటా కంపెనీ ఆధ్వర్యంలో సోమవారం కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ టాటా కంపెనీలో పనిచేసే కార్మికుల కుటుంబాల కోసం వైద్యపరంగా సలహాలు సూచనలు, ఇవ్వడమే కాకుండా, ఆర్థికంగా వెనుకబడిన వారికి వైద్య ఖర్చులు అందజేస్తామని అన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాల కోసం వైద్య శిబిరం నిర్వహించి, వారి ఆరోగ్యాలను కాపాడే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, ఆసీస్ సింగ్ మైపాల్‌రెడ్డి సుబ్రోస్, ఉపసర్పంచ్ శంకర్, మాజీ వార్డు సభ్యులు టి. యాదయ్య, నాయకులు గుయ్యని సామయ్య, టాటా కంపెనీ ఉద్యోగస్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ కంటి వైద్య శిబిరంలో 150 మందికి కండ్ల అద్దాలతో పాటు , మందులు పంపిణీ చేసినట్టు నిర్వాహకులు తెలిపారు

నిరుద్యోగ భృతి రూ.3016 లు వెంటనే ఇవ్వాలి

- బీజేవైఎం మండలాధ్యక్షులు బండిరాజు



నవతెలంగాణ-మంచాల

నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి నెలకు 3016 రూపాయలు వెంటనే ఇవ్వాలని బీజేవైఎం మండలాధ్యక్షులు బండి రాజు ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ ప్రసాద్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల మేనోఫెస్టోల్‌లో ప్రకటించిన హామీ ప్రకారం నిరుద్యోగ భృతి నెలకు 3016 రూపాయలు వెంటనే ఇవ్వాలన్నారు. ఐదేండ్లుగా క్రితం ప్రతి నిరుద్యోగికీ నెలకు రూ.3016 చొప్పున మొత్తం రూ.18,0960 నిరుద్యోగ భృతి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో యువమోర్చ మండల ప్రధాన కార్యదర్శి దండే టీకార్ విజయ్ ప్రసాద్, తిప్పాయిగూడ సర్పంచ్ చివరాల పాండు, నాయకులు భిక్షపతి, ఐలయ్య తదితరులు ఉన్నారు.

మళ్లీ సిట్టింగులకే..

అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థుల ఫస్ట్ లిస్టును సీఎం కేసీఆర్ ప్రకటించారు. అభ్యర్థుల్లో పెద్దగా మార్పులు చేయలేదు. కేవలం ఏడు స్థానాల్లో మాత్రమే అభ్యర్థులను మార్పు చేస్తున్నట్టు సీఎం తెలిపారు. వికారాబాద్ లో సిట్టింగులకే అవకాశం కల్పించారు.

- మెతుకు ఆనంద్, మహేశ్వర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, పైలెట్ రోహిత్‌రెడ్డిలకు అవకాశం
- పట్నం మహేందర్ రెడ్డి సైలెంట్






నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

అసెంబ్లీ పోరులో వికారాబాద్ జిల్లా రేసు గుర్రాలు పోటీకి సిద్ధమయ్యారు. వికారాబాద్ జిల్లాలో సిట్టింగ్‌లకే సీఎం కేసీఆర్ మళ్లీ అవకాశం కల్పించారు. చేవేళ్ల నుంచి కాలే యాదయ్య, వికారాబాద్ నుంచి డా.మెతుకు ఆనంద్, పరిగి మహేశ్వర్ రెడ్డి, కోడంగల్ పట్నం నరేందర్‌రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిలకు టిక్కెట్లు ఇవ్వనున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించారు. జిల్లాలో ఆయా స్థానాల నుంచి టిక్కెట్లు ఆశించిన నేతలు భంగపాటుకు గురయ్యారు. ఇదిలా ఉండగా తాండూరు నియోజకవర్గం నుంచి టిక్కెట్లు కోసం ఆశించిన పట్నం మహేందర్ రెడ్డిని అధిష్టానం బుజ్జగించడంతో వెనుకడుగు వేసినట్లు స్పష్టమైంది. టికెట్లు ప్రకటించే సమయంలో సీఎం కేసీఆర్ పక్కనే మహేందర్‌రెడ్డి ఉన్నారు. అయితే ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డికి మంత్రి పదవి రానున్నట్టు సమాచారం. సీఎం కేసీఆర్ మహేందర్‌రెడ్డికి మంత్రి పదవి ఇస్తానని హామీ ఇచ్చారు. దీంతో ఎమ్మెల్యే టికెట్ విషయంలో ఆయన వెనక్కి తగ్గారు. దీంతో తాండూర్ ఎమ్మెల్యే టికెట్ వివాదం సర్దుమణిగింది.

ఉద్యమకారులను పట్టించుకోని గాంధీకి మరొకసారి అవకాశం ఇవ్వద్దు

- ఉద్యమకారుల ఏకగ్రీవ తీర్మానం



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణలో ఉద్యమకారులకు తగిన గుర్తింపు ఇవ్వని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీకి మరోసారి అవకాశం ఇవ్వొద్దని తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ నాయకులు మల్లికార్జున్ శర్మ, తౌట్‌రెడ్డి సంతోష్ రెడ్డి, సాయన్న, సంగారెడ్డి, రాఘవేందర్ రావు, నర్సింగ్ రావు, శేఖర్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం వారు సమావేశం నిర్వహించారు. హఫీజ్‌పేట్ డివిజన్ లోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్‌ల సహాయ సహకారాలతోనే శేరిలింగంపల్లి అభివృద్ధి జరిగిందని అన్నారు. ఎమ్మెల్యేగా ఉన్న గాంధీ చేసిందేమీ లేదని ఆరోపించారు. తెలంగాణ వారిని విస్మరించి, తమ అనుచరులతో దాడులు చేయిస్తూ కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గాంధీకి ఈసారి అవకాశం ఇవ్వకుండా బండి రమేష్‌కు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వై వి రమణ, కృష్ణగౌడ్, సిల్వర్ మనీష్, షరీఫ్, అమ్జాద్, బాల రాజు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ యజమానులపై జీహెచ్ఎంసీ వేధింపులు ఆపాలి

- హైటెక్ సిటీ ట్రాక్టర్స్ అసోసియేషన్ నాయకులు రామకృష్ణ



నవతెలంగాణ-మియాపూర్

ట్రాక్టర్ యాజమాన్యాలపై జీహెచ్ఎంసీ అధికారులు వేధింపులు ఆపాలని హైటెక్ సిటీ ట్రాక్టర్స్ అసోసియేషన్ నాయకులు రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం శేర్లింగంపల్లి జోనల్ కార్యాలయంలో జీహెచ్ఎంసీ ఛానల్ కమిషనర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ 20ఏండ్ల నుంచి ట్రాక్టర్ వర్క్ చేస్తూ జీవనం గడుపుతున్నామని తెలిపారు. ఈ మధ్యకాలంలో రాంకీ సంస్థకు సీఎన్‌డీ కాంట్రాక్ట్ ఇచ్చినట్టు తెలిపారు. ఈ తరువాత ట్రాక్టర్ వారి దగ్గర టన్ను రూ.280 డిసైడ్ చేసినట్టు తెలిపారు. తాము ట్రాక్టర్‌కి రూ.250 నుంచి రూ.300 వరకు ఇస్తామని కమిషనర్‌కు చెప్పినట్టు తెలిపారు. రేట్ డిసైడ్ చేసి తమను ఆదుకోవాలని కోరారు. అలాగే ట్రాక్టర్లను సీజ్ చేయకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగేష్, ఈ.గోపాల్, శ్రీకాంత్, శివ, ఇషాక్, నరేష్, అంకమ్మరావు, తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్‌లో బీజేపీ నియోజకవర్గ సమావేశం



- పాల్గొన్న కర్నాటక ఎమ్మెల్యే గోపాలయ్య

నవతెలంగాణ-శంషాబాద్

రాష్ట్రంలో గెలుపే లక్ష్యంగా బీజేపీ చేపట్టిన రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రవాస్ కార్యక్రమం శంషాబాద్‌లోని వేగం ఫంక్షన్ హాల్లో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నాటక ఎమ్మెల్యే గోపాలయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8 రోజులపాటు నియోజకవర్గ పరిధిలో బీజేపీ స్థాయి అంచనాతో పాటు పార్టీ బలోపేతం తీసుకోవాల్సిన నిర్ణ యాల గురించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమం, అభివృద్ధి పథకాలు, రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తున్న నిధులు, కేంద్ర ప్రభుత్వం అంశాలపై ప్రజల్లో చర్చించాలని నిర్ణయం తీసుకున్నారు. ఆయా గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అసెంబ్లీ ఎన్నికల్లో అధికారమే లక్ష్యం గా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రేమ్‌రాజ్, బుక్క వేణుగోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు చింతల నందకిషోర్, వి. చంద్రయ్య, వెంకటయ్య, మహిపాల్‌రెడ్డి, ఎన్.కుమార్ యాదవ్, ఎం.కుమార్, భాస్కర్‌రెడ్డి, రాజిరెడ్డి, మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.



అంగరంగ వైభవంగా కావడ్ యాత్ర

- పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్ రామ్‌గూడాలో కావాడ్ సేవా సంగ్ ఆధ్వర్యంలో కావడ్ యాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి నానక్ రామ్ గూడా స్థిరపడిన మార్వాడీలు సుఖ సంతోషంగా ఉండాలన్నారు. వ్యాపారం అభివృద్ధి చెందాలని, ప్రతి యేటా కావడి యాత్ర నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. వీర హనుమాన్ దేవాలయం నుండి నర్సింగ్ మంచిలేశ్వర్ శివాలయం వరకు యాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ ఓబీసీ ఉపాధ్యక్షులు స్వామిగౌడ్, రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యదర్శి వరలక్ష్మి ధీరజ్, సీనియర్ నాయకులు కైలాష్‌సింగ్, రంజిత్‌సింగ్, కావాడ్ సేవా సంగ్ ఆర్గనైజర్స్ శివ సింగ్, విశాల్‌సింగ్, మహేష్ సింగ్, కాలనీవాసులకు, స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బంజారా సేవా సంఘం కార్యవర్గ సభ్యుల నియామకం

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులను నియమించినట్లు ఆ సంఘం సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం నడిగడ్డ తండాకు చెందిన స్వామి నాయక్ ఆల్ ఇండియా బంజారా సేవాసంఘ్ స్టేట్ జాయింట్ సెక్రెటరీగా నియమితులైయ్యారు. రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా తిరుపతి నాయక్, శేరిలింగంపల్లి నియోజకవర్గం అధ్యక్షులుగా ఆర్.గోపాల్ నియమితులయ్యారు. తమపై నమ్మకం ఉంచి, తమపై పదవి బాధ్యతలు ఇచ్చిన సంఘం పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. బంజారా సోదరులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూస్తామని తెలిపారు.





సిట్టింగ్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు మళ్ళీ టికెట్

- ఘనంగా సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

నవతెలంగాణ-రాజేంద్రనగర్

తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను సీఎం కేసీఆర్ సోమవారం ప్రకటించారు. రాజేంద్రనగర్ సిట్టింగ్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మళ్ళీ టికెట్ కేటాయించారు. దీంతో రాజేంద్రనగర్ నియోజకవర్గం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకొని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. ఇప్పటికే నియోజకవర్గంలో వరసగా మూడు సార్లు గెలిపొందిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ నాల్గోవ సారి



బరిలో నిలిచారు. ప్రజల మనిషిగా ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉండే నాయకుడిగా ప్రకాష్‌గౌడ్‌కు మంచి పేరు ఉంది. ఇదే ఆయనకు వరుసగా మూడుసార్లు విజయాన్ని తెచ్చి పెట్టింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మళ్లీ టికెట్ కేటాయించినందుకు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తను ప్రజల మనిషినని, ప్రజాసేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. తన జీవితం ప్రజా సేవకే అంకితం అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్‌కి కంచుకోట అన్నారు. ఇక్కడ ఇతర పార్టీలకు స్థానం లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ సీనియర్ నాయకులు గణేష్ గుప్తా, చైర్మన్ సుష్మ మహేందర్ రెడ్డి, జడ్పీటీసీ తన్వి రాజ్, పార్టీ మండల అధ్యక్షులు చంద్రారెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్‌గౌడ్, ధర్మారెడ్డి, మహేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.